సింహాచలం దేవస్థానం ఓరియంటల్ హైస్కూలు

సింహాచలం దేవస్థానం ఓరియంటల్ హైస్కూలు, సింహాచలం (వయా) వాల్తేరు R.S. నందు పనిచేయుటకు యీ దిగువ ఉద్యోగములకు అర్హతగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. గవర్నమెంటు స్కేలు ప్రకారము జీతము, కరువుభత్యము ఇవ్వబడును.

1. ఒక లెక్కల అస

కాశ్మీర్ సమస్యలో బ్రిటిష్ ప్రమేయం

సష్టమేగాని మేలుజరగదని కార్మికపక్షం ప్రతినిధివర్గం హెచ్చరిక

రావల్పిండి, మే 21:

కాశ్మీర్ సమస్య పరిష్కారంపేరున భారత-పాకిస్తాన్ వ్యవహారాలలో బ్రిటన్ అనవసరంగా ప్రమేయం పెట్టుకునే విషయంలో మేలు జరగడంకన్నా చెరుపు ఎక్కువ జరుగుతుందని బ్రిటిష్ కార్మిక పక్షం ప్రతినిధివర్గంసభ్యులు నేడు లాహోర్‌లో పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ హెచ్చరించారు.

స్వతంత్రరాజ్యాల వ్యవహారాలలో బ్రిటన్ కల్పించుకోదని, ప్రజాస్వామ్యము, స్వయం నిర్ణయాధికారము వేరువేరు విషయాలని గూడ వారు తెలియజేశారు.

ఈ ప్రతినిధివర్గానికి శ్రీ జాన్‌స్ట్రాచా నాయకుడు వీరు ఇప్పుడు రావల్‌పిండికి పోతున్నారు.

భారత్‌కు ఆయుధాలు: పాక్‌మంత్రి హెచ్చరిక

భారతదేశానికి ఆయుధాలను ఇవ్వడంలో పాశ్చాత్యరాజ్యాల విజ్ఞతమగూర్చి లాహోర్ విలేకరులు ఈ ప్రతినిధివర్గాన్ని నిలదీసి ప్రశ్నించారు. అందుకు సమాధానంఇస్తూ, తాము పాకిస్తాన్ ప్రభుత్వం అప్పీలుపై తమ రెండుదేశాలమధ్య వర్తకవాణిజ్యాలఅభివృద్ధికల పాపకాశాలను పరిశీలించడానికి వచ్చామని వారు అన్నారు.

ఈలోగా పాకిస్తాన్ తంతి తపాలామంత్రి ఖాన్ సాబూర్ క్వెట్టాలోమాట్లాడుతూ, భారతదేశానికి పాశ్చాత్యరాజ్యాలు ఆయుధాలను ఇవ్వరాదంటూ ఒక ప్రవచనంగంధేశారు. భారతదేశంతో తనకు సాయుధతగాదా అంటూలేదని చెప్పాడు. పాశ్చాత్య రాజ్యాలు భారత్‌కు ఈ సహాయం చెయ్యడంలో అర్థం లేదని ఆయన అన్నారు.

"భారత్‌కు 15 డివిజన్ల సైన్యంవుంది. అందులో 12 డివిజన్‌లు పాకిస్తాన్ సరిహద్దులలో కేంద్రీకరించబడి వున్నాయి" అనిగూడ ఆయన తెల్పారు.

పాకిస్థాన్‌తో మంతనాలు; కాశ్మీర్ ఎం. పి. ల ప్రకటన

కాశ్మీర్‌సమస్య పరిష్కారంకోసం ఇటీవల జరిగిన మంతనాలవల్ల పాకిస్తాన్ ఇందునిమిత్తం మంతనాలు జరిపి లాభంలేదని తేలిందని, నిజాయితీ లేనివాళ్లతోను, విరోధాన్ని ప్రదర్శిస్తున్నవారితోను మంతనాలు జరపడం వృథా అని పార్లమెంటులో కాశ్మీర్ సభ్యులు శ్రీయుతులు, నసీర్ హుస్సేన్ నమ్నాని, అబ్దుల్ ఘని గోనీలు ఒక ప్రకటన చేశారు.

కాశ్మీర్ వ్యవహారంలో పశ్చిమరాజ్యాల జోక్యం

కృష్ణమీనన్ హెచ్చరిక

బొంబాయి, మే 20: "నిజానికి ఇకముందైనా" కాశ్మీర్ సమస్యకు "దూరంగా" ఉండవలసిందని మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు బ్రిటన్, అమెరికాలకు సూచించారు.

జెర్సీలోనూ, తదితరచోట్ల తమ సమస్యను పరిష్కరించుకోలేక పోయిన పాశ్చాత్య రాజ్యాలు, పాకిస్తాన్‌తో సమాలోచనలద్వారా ఒక పరిష్కారానికి రావటం మంచిదని భారతదేశానికి "ధర్మవన్నాలు" చెప్పటం వింతగా ఉన్నదని ఆయన అన్నారు.

పౌరసంఘం అధ్యక్షత నిర్వహించిన ఒక సభలో మాట్లాడుతూ శ్రీ మీనన్ ఈ అభిప్రాయాలు వ్యక్తంచేశారు.

"కాశ్మీర్ వివాదంలో మూడవ పక్షం అనేది లేనే లేదు, కాబట్టి" మూడవపక్షం మధ్యవర్తిత్వం ప్రసక్తి రానేరాదని ఆయన స్పష్టం చేశారు.

మూడవపక్షం మధ్యవర్తిత్వంఅంటే నిష్పక్షికంగా వ్యవహరించగలిగేవ్యక్తి ఒకరు ఉండాలనీ, ఈ సందర్భంలో భారతదేశం ఒక్కటే ఒక వైపూ, పాకిస్తాన్ దానితో మైత్రికల పశ్చిమ రాజ్యాలు మరొక వైపునా ఉన్నాయనీ శ్రీ మీనన్ పేర్కొన్నారు.

"కనుకనే ఇక్కడ మూడవపక్షం అంటూ లేదు" అని ఆయన విశదంచేశారు.

ఒకదేశం సార్వభౌమాధికారంపై సమాలోచనలు జరిగే వీలులేదనీ, దేశవిచ్ఛిత్తికి దారితీసే ఎట్టి సూచనను ఆమోదించలేమనీకూడా ఆయన అన్నారు.

భారతదేశంలో కాశ్మీర్ విలీనీకరణ వ్యవహారాన్ని తిరుగతోడినట్లయితే మాజీ సంస్థానాలన్నిటి వ్యవహారం తిరుగదోడినట్లవుతుందనీ, మత ప్రాతిపదికపై కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు అప్పగించినట్లయితే, దేశంలోని మిగతాప్రాంతాలలో నివసిస్తున్న హిందు-ముస్లింల మధ్య వంధర్షణలు చెలరేగుతాయనీ శ్రీ మీనన్ హెచ్చరించారు. ఈ రెండు సూచనలుకూడా భారతదేశం సమైక్యతకు, సార్వభౌమాధికారానికి గొడ్డలిపెట్టువంటివి కాబట్టి అత్యంత ప్రమాదకరమైనవని తెలార్రు.

పాకిస్తాన్‌లో ఒక పరిష్కారం కుదురుకొనడానికి భారతదేశం మొదటినుంచికూడా ప్రయత్నిస్తోందనీ, కాని పాకిస్తాన్ సాధిస్తున్న తుత్తుంవల్ల అది సాధ్యంకాలేదనీ శ్రీ మీనన్‌చెప్పారు. భారతదేశాన్ని ఇబ్బందిపెట్టి సమాలోచనంపొందాలని పాకిస్తాన్ ఆశిస్తోందనీ చెబుతూ, చైనా-పాకిస్తాన్ పరిహద్దు ఒప్పందమే ఇందుకు నిదర్శనమని శ్రీ మీనన్ అన్నారు.

బడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ ఇ. వరదారెడ్డి తెనాలికి బదిలీఅయ్యారు. వారిస్థానే శ్రీ ఏపాదరావుగారు చార్జి పుచ్చుకొన్నారు. (స్వ. వి.)

కాంగ్రెస్ ఎన్నికల సభలో గల్లంతు

గోండాల్‌లో విపరీత సంఘటన

రాజకోట, మే 21: గోండాల్‌లో జరిగిన ఒక కాంగ్రెసు ఎన్నికల ప్రసంగసభలో 45 నిమిషాలసేపు ఎవరు రాళ్లు విసిరి వానాగల్లంతు చేశారు. ఈ సందర్భంలో కొంతమందికి గాయాలుగూడా అయినాయి. శ్రీమతి ఇందిరా గాంధీ, ఈ సభతో ఉపన్యాసించవలసి వుంది.

సభలో బరోడా మహారాజు ఉపన్యాసం ప్రారంభించిన వెంటనే ఈ గల్లంతు ప్రారంభమైంది. కొందరు సభలో లేచి నిలబడి కాంగ్రెసువల్ల ప్రజలకు జరిగిన మేలు ఏమిటని ప్రశ్నలువేశారు. ఆ ప్రశ్నలకు జవాబు ఇవ్వడానికి శాసనసభ్యుడు శ్రీ వాజుభాయ్ షాదే చారు. ఆయన జవాబును వినడానికి సభలో ఒకవర్గంవారు అభ్యంతరం చెప్పారు, దానితో కాంగ్రెసుకు వ్యతిరేక నినాదాలు అనుకూల నినాదాలు ఆరంభమైనాయి. 45 నిమిషాలసేపు సభఅంతా అల్లకల్లోలం అయిపోయింది. అప్పుడే ఈ రాళ్లవినరడం జరిగింది.

ఇంతలో శ్రీమతి గాంధీ రాగా జనంలో కొందరు వ్యతిరేక నినాదాలుచేశారు. ఆపరికి ఎట్లా అయితేనేమి సభలో శాంతి నెలకొల్పబడింది.

శ్రీమతి ఇందిరాగాంధీ ఆ అనంతరం ఈ సభలో 30 నిమిషాలసేపు మాట్లాడారు. నినాదాన పద్ధతిని ఖండించారు సభను పాడుచేద్దామనుకున్నవారిని "జంగ్లీ"లు అని నిందించారు. మహాత్మాగాంధి జన్మభూమిలో ఇట్టి అల్లరులు చేయడం మహా అపచారం అని హెచ్చరించారు.

తర్వాత ఆమె కాంగ్రెసుదేశంలో సాధించిన అభివృద్ధిగురించి, కాంగ్రెసు విధానాలను గురించి వివరించారు.

బాంకాక్‌లో దినేశ్‌సింగ్

బాంకాక్, మే 21: భారత విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ కౌలాలంపూర్ నుంచి నేడు ఇక్కడికి చేరుకున్నారు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ గౌరవార్థం గులిస్తాన్ రాజభవనంలో ఇరాన్ రాజు రాజలాంఛనాలతో పెద్దవిందుచేశారు

అమ్రోహాలో కృపలానీ విజయం: ఫరూకాబాద్‌లో లోహియా గెలుపు

యు. పి. ఉపఎన్నికలలో కాంగ్రెస్‌కు అపజయం: జాన్‌పూర్ జనసంఘ్ ఓటమి

న్యూఢిల్లీ, మే 22:

లోక్‌సభకు ఉత్తరప్రదేశ్‌లోని రెండు నియోజకవర్గాలనుంచి జరిగిన బైఎలక్షన్‌లలో కాంగ్రెస్ ఓడిపోవడంవల్ల దాని ప్రతిష్ఠకు కొంత దెబ్బతగిలిందనే చెప్పాలి.

అమ్రోహా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థీ, కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖామంత్రి అయిన శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంను స్వతంత్ర అభ్యర్థి (ఇండిపెండెంటు) ఆచార్య జె. బి. కృపలానీ 50,445 ఓట్ల మెజారిటీలోను, ఫరూకాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి, కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్‌శాఖ మాజీమంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్‌ను సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ మనోహర్ లోహియా 57,588 ఓట్లతోను ఓడించారు.

కృపలానీ-ఇబ్రహీం పోటీ చేసినవోట్లు ఆరుగురు స్వతంత్రులకు (పోటీ అభ్యర్థులు) డిపాజిట్లు గల్లంతు అయినవి. వారందరికీ కలిపి 20,856 వోట్లు మాత్రమే లభించినవి.

లోగడ రెండు సార్లు ఓడిపోయిన డాక్టర్ లోహియాకు ఎన్నికలలో ఇదే ప్రథమ విజయం.

కేస్కర్ ఎన్నికలలో ఓడిపోవడం 15 నెలలో ఇది రెండవసారి.

లోహియా—కేస్కర్ పోటీచేసిన నియోజకవర్గంలో మరి యిద్దరు అభ్యర్థులు-భారత్ సింగ్ రాధూరే అనే ప్రజా సోషలిస్టు, ఛౌదిలాల్ అనే స్వతంత్రుడు డిపాజిట్లు పోగొట్టుకొన్నారు.

అయితే లోక్‌సభలోని జాన్‌పూర్ స్థానాన్ని జనసంఘంనుంచి కాంగ్రెస్ చేజిక్కించుకొన్నది. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రాజ్ దేవ్‌సింగ్, అఖిలభారత జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయను 59,197 వోట్ల తేడాతో ఓడించివేశారు.

1962 ఎన్నికలలో ఈ నియోజకవర్గంలో జనసంఘం అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థిని నేడు వేల వోట్లకుపైగా మెజారిటీతో ఓడించి వున్నారు.

కాంగ్రెస్ సందర్భకు లోబడి పనిచేసే ఉత్తరప్రదేశ్ సోషలిస్టు ప్లానింగ్ ఫోరమ్‌కు శ్రీ రాజ్ దేవ్‌సింగ్ ప్రధాన కార్యదర్శి.

75 సంవత్సరాల వయస్సుకల కృపలానీ తన నియోజకవర్గం ప్రజలకు అభినందన సందేశం పంపారు.

అమ్రోహా నియోజకవర్గంలో 1957, 1962 ఎన్నికలలో (స్వతంత్రుడు) మౌలానా హిఫజుల్‌రహ్మాన్ (కాంగ్రెసు) జనసంఘం అభ్యర్థిని 22,646 వోట్ల తేడాతో, 17,192 వోట్ల తేడాతో ఓడించివున్నారు.

1962 ఎన్నికలలో శ్రీ కృపలానీ బొంబాయి నియోజకవర్గంలో అప్పటి రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌చే దాదాపు 1½ లక్ష వోట్లతేడాతో ఓడించబడినారు.

1957 ఎన్నికలలో కృపలానీ సతారా (బీహార్) నియోజకవర్గంనుంచి లోక్‌సభకు ఎన్నికైనారు.

53 సంవత్సరాల వయస్సుకల డాక్టర్ లోహియా 1962 ఎన్నికలలో ఫూల్పూర్ నియోజకవర్గంలో శ్రీ నెహ్రూపై 64571 వోట్ల తేడాతో ఓడించబడినారు.

ప్రజాసోషలిస్టుల హర్షం

కృపలానీ విజయాన్ని ప్రజాసోషలిస్టు నాయకుడు త్రిలోక్‌సింగ్ పార్టీ చైనా పట్ల ప్రభుత్వ విధానాలకిది నిరసనచిహ్నమన్నారు.

ఇబ్రహీం ఓటమి కాంగ్రెసు ప్రభుత్వం పట్ల విశ్వాసలేమి ప్రకటనగా ప్రజాసోషలిస్టు నాయకుడు డా. ఘరేరీ వర్ణించారు.

కృపలానీ, లోహియాల విజయం ప్రభుత్వం తటస్థవిధానం వోటమిలని శ్రీ నారాయణ్ పాండే (సోషలిస్టు యునైటెడ్ గ్రూప్ నాయకుడు) వ్యాఖ్యానించారు.

వోటింగ్ వివరాలు

అమ్రోహా నియోజకవర్గం:

మొత్తంవోటర్లు	4,29,060
పోలుఅయినవోట్లు	2,38,443

ఆచార్య కృపలాని (స్వతంత్రుడు) 1,28,724.

హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం(కాంగ్రెస్) 78,279.

అబ్దుల్‌రాజ్ (స్వతంత్రుడు) 774.

ఆలీబహదూర్‌ఖాన్ (స్వతంత్రుడు) 5131.

జబర్‌సింగ్ (స్వతంత్రుడు) 10 832.

రామప్రసాద్‌సేవక్ (స్వతంత్రుడు) 2003.

భోటారామ్ (స్వతంత్రుడు) 1861.

హలిముద్దీన్ రహీల్ మోలాయ్ (రివల్టిన్) 1075.

చెల్లని వోట్లు: 9584.

చివరి ఆరుగురు అభ్యర్థులకు డిపాజిట్లు దక్కలేదు.

ఫరూకాబాద్ నియోజకవర్గం: మొత్తం వోటర్లు 4'77,099. పోలు అయిన వోట్లు 1,87,201,

డాక్టర్ రామమనోహర్ లోహియా (సోషలిస్టు) 1,07.816.

డాక్టర్ బి. వి. కేస్కర్ (కాంగ్రెస్) 50,228.

బి. ఎస్. రాథోర్(పి. ఎస్. పి.)19395.

ఛౌదిలాల్ (స్వతంత్రుడు) 5,422.

మురిగిపోయిన వోట్లు 4340.

జాన్‌పూర్ నియోజకవర్గం మొత్తం వోటర్లు 419315.

పోలు అయిన వోట్లు: 2,08,072,

రాజ్ దేవ్‌సింగ్ (కాంగ్రెస్) 127550.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ (జనసంఘం) 68,363.

హీరాలాల్ (ప్రజాపతి: (స్వతంత్రుడు) 5118.

మురిగిపోయిన వోట్లు 7051.

చివరి అభ్యర్థి డిపాజిట్ కూడా నోచుకోలేదు.

ముస్లింలు త్రికరణశుద్ధిగా తమ మీదుల నిర్వహించాలి

ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుస్సేన్ విజ్ఞప్తి

మద్రాస్, మే 22:

భారత ముస్లింలు ప్రత్యేకమంగా యివ్వడు దేశపరిపాలనాబాధ్యతను వహించే స్థానాన్ని సాధించుకున్నారు. ముస్లింలు తమ ఈ హోదా న్యాయమైనదనిపించుకోవాలి. త్రికరణశుద్ధిగా తమవిధులను నిర్వహించేందుకు ప్రయత్నించాలి, అని భారత ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుస్సేన్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

సార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. జి. జమాల్ మొయిద్దీన్ అశోకాహోటల్‌లో చేసిన విందు సందర్భంగా నగరంలోని ముస్లిం సమాజాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ డా॥ జకీర్ హుస్సేన్ హిందూస్థానీలో ఇంకా ఇలాఅన్నారు. మనది మతంలో సంబంధములేని రాజ్యము. భారతముస్లింలు భారతీయులు వారు కేవలైన సమస్యలంటే, సామంజస్యతతోను అవగాహనతోను కూటుంబంలోని ఒకవిధమైన తమ సమస్యలను పరిష్కరించుకోవాలి. భారత ముస్లింలు దేశంలోని ఇతర తెగలవారితోపాటు సమానభాగస్వాములుగా నివసిస్తున్నారు. ముస్లింలకు ఇతర తెగలవారిచ్చిన అభిమానము వుండాలి. వారిలో నిజమైన పౌరతత్వము నెరపాలి.

ఇంతకు ముందు ఒకసారి ఢిల్లీలో 'జామియామిల్లియా'కు విరాళాలకోసమై నేను మద్రాసు వచ్చాను. ఇప్పుడు భారత ప్రభుత్వము ఆలీఖర్ విశ్వవిద్యాలయానికి సాలీనా రు 50 లక్షలు గ్రాంటు ఇస్తున్నది. ఆలీఖర్ విశ్వవిద్యాలయంలో మంచి కృషి జరుగుతున్నది. ప్రస్తుతము 'జామియామిల్లియా'కు కూడా ప్రభుత్వమును ఉదారమైన సహాయం అభిస్తున్నది."

ఉపన్యాసానంతరం ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుస్సేన్, కూర్చున్నవారు మర్చిలేని ఇతర అన్నారు. "హిందీతోబాటు ఇంగ్లీషుకూడ ఉపయోగించాలని మద్రాసు ప్రజల అభిప్రాయమనే విషయము నాకు తెలుసు. మొదట శ్రీ మొయిద్దీన్ ఇంగ్లీషులో ఉపన్యసించినందున, నేను హిందీలో మాట్లాడటము సముచితమని తలచాను."

శ్రీ జమాల్ మొయిద్దీన్ మాట్లాడుతూ, మతముతో సంబంధములేని భారత్‌లాంటిదేశము వర్ణకుల వినిమత లేకుండా ఆ రంగా పదవులకు తగిన వ్యక్తులనే ఎన్నుకుంటుందనే విషయము ఉపరాష్ట్రపతిగా డా॥ జకీర్‌హుస్సేన్ ఎన్నికవల్ల బుజువైనదన్నారు. మధ్యప్రాచ్య దేశాలలో యిటీవల పర్యటించి వచ్చినందుకు డా॥ జకీర్ హుస్సేన్‌ను అభినందిస్తూ, వారు అమెరికా, పశ్చిమ ఐరోపా దేశాలను సందర్శించాలన్నారు. భారత్‌లో 5 కోట్ల ముస్లింలున్నారని; అపోహలవల్ల, దక్షిణలో రాజకీయ పరిస్థితిని సరిగా అర్థము చేసుకోలేక పోవడమువల్ల భారత ముస్లింలలో కొంత అసంతృప్తి వున్నమాట వాస్తవమేనని అయితే ముస్లింలు తాము కూడా సమాన భాగస్వాములమని తెలుసుకొని దేశ రాజకీయోద్యమంలో పాలు పంచుకోవాలని శ్రీ మొయిద్దీన్ అన్నారు.

ఈ సభకాకి మద్రాసు గవర్నర్ శ్రీ బీష్మనారాయణ్ మేహ్రా, ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్, కన్వీనర్ ప్రతినిధులు హాజరయ్యారు. అనంతరము ఆర్కాట్ రాకుమారుడు ఉపరాష్ట్రపతికి తేనీటివిందు చేశారు.

మహాబలిపురం సందర్శన

ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుస్సేన్ నిన్న ఉదయం మహాబలిపురానికి, అక్కడవున్న చరిత్రాత్మకమైన ప్రాచీన కళాఖండాలను చూచారు. ఉపరాష్ట్రపతితోబాటు మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ వున్నారు. మహాబలిపురంలో చెంగల్పట్టు జిల్లా కలెక్టరు శ్రీ ఎ. అనంత పద్మనాభన్ ఉపరాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. పురాతత్వశాఖ వారు డా॥ జకీర్ హుస్సేన్‌కు అక్కడి చరిత్రాత్మక చిహ్నాలనిం టినిచూపి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. మహాబలిపురంలో ఒకగంటసేపువుండి ఉపరాష్ట్రపతి ప్రభృతులు తిరిగి మద్రాసు వచ్చారు.

దొంగనోట్ల కేసు

12 వ ముద్దాయికి బెయిల్ నిరాకరణ

మద్రాసు, మే 22: అంతరాష్ట్ర పందరూపాయల దొంగనోట్ల కేసులో 12 వ ముద్దాయి కె. రాధాకృష్ణకు మద్రాసు హైకోర్టు ఇచ్చిన బెయిల్ నిరాకరించింది.

ఈ కేసులో ముద్దాయిల పందరిని సెషన్స్ విచారణకు పంపుతూ 8 వ లాజధాని మేజిస్ట్రేటు ఉత్తర్వు చేసివున్నారు.

12 వ ముద్దాయి కె. రాధాకృష్ణ పెట్టుకున్న బెయిల్ దరఖాస్తును నిరాకరిస్తూ, ఈ దశలో పిటిషనర్‌ను బెయిల్‌పై వదిలిపెట్టడము క్షేమముగాదని, ముద్దాయి పంచాయతీబోర్డు అధ్యక్షుడయినందున సాక్షులను త్రిప్పకునే ప్రమాదమున్నదని విజ్ఞప్తి చేయబడినదని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. రామకృష్ణన్ పేర్కొన్నారు.

దొంగతనం నేరంపై యువకుని అరెస్టు

మద్రాసు, మే 22: దొంగతనంనేరంపై బాలన్ అనేయువకుని నగరపోలీసులు అరెస్టు చేశారు. మార్చినెలలో నగరములోని వీడుబావుల వీధిలోని ఒక ఇంటినుండి రు 6 వేలు విలువ చేసే నగలను యీ యువకుడు దొంగించుకుపోయాడని పోలీసులు ఆరోపించారు. దర్యాప్తు జరుగుతున్నది.

భారత్ అజేయం

ప్రజలపూర్ణ విశ్వాసానికి రఘురామయ్య విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 21: భారత్‌ను ఎవరూ జయించలేరు, మాతృభూమి రక్షణకు భారతీయులందరూ దృఢంగాలేచి నిలబడతారనే విషయంలో దేశంలోని స్త్రీ పురుషులందరికి విశ్వాసం ఉండటం నేడు అత్యావశ్యకమని కేంద్ర ఆయుధోత్పత్తిశాఖ మంత్రి, శ్రీ కొత్త రఘురామయ్య నేడిచట చెప్పారు.

నేటి ఉదయం వారు విశ్వ విద్యాలయ ఆవరణలో ఎన్. సి. సి. అధికారులు, శిక్షకులుగా శిక్షణ పొందుతున్న దళాలవారి సమక్షంలో మాట్లాడారు.

మంత్రి వెంట సత్యేక శాస్త్రి సలహాదారు డా. ఎస్. భగవంతం, ఆంధ్రాసర్కిల్ ఎన్. సి. సి. మైరక్టర్, ఎయిర్ కమోడర్ సత్యనారాయణ్ వచ్చారు.

ఆర్ట్సుకాలేజి ఎదురుగా శిక్షణ పొందుతున్న 223 మంది గౌరవ విద్యార్థిని ప్రదర్శించారు. వీరు ఆంధ్రప్రదేశ్‌లోని మూడు విశ్వ విద్యాలయాలకు చెందిన వారు శ్రీ రఘురామయ్య శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. అచట 197 మంది ప్రీ కమీషన్డ్ ఎన్. సి. సి. అధికారు వివిధ రకములైన ఆయుధాలను ప్రదర్శించటం చూశారు. ఇంత చక్కని శిక్షణను యిస్తున్నందుకు వారు ఎన్. సి. సి. ని అభినందించారు.

చైనా దాడిని గురించి ప్రస్తావిస్తూ భారత ఆర్థిక రంగంపై దెబ్బ తీయు నిమిత్తమే అదనుకోసం చైనా ఎన్నాళ్ళు వేచియున్నదని చైనా గత ఇరవై సంవత్సరాలుగా యుద్ధ సన్నాహాలు చేస్తూనేవున్నదని బాగా అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టిని కేంద్రీకరించిందని తెల్పారు.

ప్రస్తుత తరుణంలో తరిగి చైనా ఎప్పుడు దండెత్తుతుందో ఎవరూ చెప్పలేరని అందువల్ల అందరూ సమస్త త్యాగాలకు సిద్ధపడి వుండాలని వారు చెప్పారు. అంతిమ విజయం భారత్‌దేనని వారు తెల్పారు.

ప్రారంభంలో ఎయిర్ కమోడర్ సత్యనారాయణ్ మంత్రి స్వాగతమిస్తూ ప్రస్తుత శిక్షణ శిబిరంలో రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలకు చెందిన వారు సుమారుగా మైసూరు, కేరళకు చెందినవారు కూడా శిక్షణ పొందుతున్నారని తెల్పారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌పై ఎట్టి పిర్యాదులు లేవు

కాంగ్రెస్ అధ్యక్షుని వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 21: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌పై అఖిలభారత కాంగ్రెస్‌సంఘానికి ఎటువంటి ఫిర్యాదులు రాలేదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య నేడు ఇచ్చట విశదం చేశారు.

శ్రీ కోట పున్నయ్యను ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం కార్యదర్శిగా నియమించడాన్ని గూర్చి విలేకరులు వేసిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, ఈ విషయంలో ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం జవాబుకోసం అఖిలభారత కాంగ్రెస్ సంఘం ఎదురుచూస్తున్నదని, అ జవాబు రాగానే తగిన చర్య తీసుకోబడుతుందని శ్రీ సంజీవయ్య చెప్పారు.

ఈ సందర్భంలో శ్రీ సంజీవయ్య కొన్ని ముఖ్య విషయాలను వివరించేశారు. పార్లమెంటు సభ్యులకు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలలో పదవులు ఇవ్వరాదు. ఎవరికైనా అందుకు ఎన్నుకొనేపక్షంలో, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఏకగ్రీవంగా, అట్టి అధికారాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి ఇవ్వాలి. సభ్యులలో ఎవరు అంగీకరించకపోయినా, ఆ నియామకం చెల్లదు. ఈ విషయాన్ని ప్రదేశ్‌కాంగ్రెస్ సంఘాలకు విశదీకరింపబడినాయి అని చెప్పారు.

బీహార్‌కాంగ్రెస్ వ్యవహారాలను గూర్చి మాట్లాడుతూ, ఆ రాష్ట్రం కాంగ్రెస్ సంఘం త్వరలో రద్దు చేయబడుతుందని, తాత్కాలిక సంఘం నియమింపబడుతుందని కాంగ్రెస్ అధ్యక్షులు వెల్లడిచేశారు.

ఉద్యోగులకు ప్రభుత్వ భీమా పథకం

న్యూఢిల్లీ, మే 21: ఉద్యోగులకు ప్రభుత్వ ఆరోగ్య భీమాపథకం అమలు ఆంధ్రప్రదేశ్‌లో మార్కాపురం, గుంతకల్లు పట్టణాలకు కూడా, మార్చి 31 తో అంతమయిన త్రైమాసకాలంలో విస్తరించ బడినది.

మద్రాసు, బీహారు, మైసూరు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో కొన్ని పట్టణాలకుకూడా ఈ పథకం అమలు విస్తరించ బడినది.

ఈ పథకంక్రింద 1963 మార్చి 31 నాటికి భీమాచేయబడిన వారిసంఖ్య 23.35 లక్షలు.

కర్నూల్ పంచాయితి సమితి - చిబ్ రెండరు నోటీసు

సీలు వేసిన రెండర్లు యల్.యస్. ఫారము పద్ధతిని ఈ దిగువనుదహరించిన పనులకు గాను కర్నూలు, బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసరుగారిచే, కర్నూల్ పంచాయితి సమితి ఆఫీసులో తేది 4-6-63 సాయంకాలం 4 గంటలవరకు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 4-30 గం॥లకు ఆ రెండర్లు బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసరుగారిచే తెరువబడును. రెండరు షెడ్యూల్స్ 1-6-63 తేదీనుండి 3-6-63 వరకు సమితి ఆఫీసులో అమ్మబడును.

వరుస నెం.	పని పేరు	రెండరు ఫారము ఖరీదు	ప్రథమ ధరావత్తు	పూర్తిచేయ వలసిన కాలము
1.	కర్నూల్ పంచాయితి సమితి ఆఫీసు భవనము కట్టించుట	రు. 10-20	రు. 700/-	ఆరు మాసములు
	ఎస్టిమేటు: రు. 28,000/-			

కర్నూల్. 15-5-63

(సం) ఆర్. హరిహరరావు, బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసరు.

-PRADIP- Toshiba (JAPAN)

COLLABORATION

Now Offer....

FLUORESCENT TUBES

— of optimum service value made in collaboration with Toshiba to the exacting specifications by.....





-PRADIP- BALLAST

PRADIP LAMP WORKS

India's leading Lamp Makers

PATNA-9



-PRADIP- STARTER

పనుచిగుళ్ల బాధలు, దంతక్షయం సఫల సిద్ధంగా నిరోధించ బడినవి ఫోర్‌హన్స్' టూత్‌పేస్టు వల్లనే

అయాచితమైన యోగ్యతా పత్రములవల్ల ఋజువైనది *

* ఈ యోగ్యతా పత్రములను జాన్‌సన్ ప్రెసేన్సర్స్ అండ్ కం., లి. వారి ఏ ఆఫీసులోనైనా చూడవచ్చును.

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ వైశాఖ
బహుళ అమావాస్య
1963 సం॥ మే 23 గురువారం
గు॥ అమావాస్య ప 9-30; కృత్తిక
ప. 12-43 వర్జ్యం రా. 2-59 ల
4-25 కు.
జ్యేష్ఠమాసం
శు॥ పాడ్యమి మే 24 శుక్రవారం
శు॥ పాడ్యమి ఉ. 6-3 విదియ
తె 2-59 రోహిణి ప. 10 8 వర్జ్యం
ప. 3-13 ల 4-41 కు.

ఆంధ్రపత్రిక

ఓరులేయివి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మవథముల కెల్ల.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ వైశాఖ
బహుళ అమావాస్య
గురువారం

భారత్‌కు సహాయం

అమెరికాలో శ్రీ కృష్ణమాచారి మంతనాలు పూర్తి అయినాయి. ఇంతకుముందు ఆయన ఆస్ట్రేలియాలోను కెనడాలోను మంతనాలు జరిపి వున్నారు. ఈ మంతనాలన్నీ చైనా దండయాత్ర ఫలితంగా భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యల మీద, దాని ప్రతిఘటనకు అవసరమయ్యే సహాయంమీద జరిగాయి. కృష్ణమాచారి చెబుతున్న మాటలనుబట్టి చూస్తే ఇవి జయప్రదం అయినట్లే తోస్తున్నది.

ఒక సమస్యమీద మంతనాలు జరిగినప్పుడు అవి జయప్రదం కావడం రెండు విధాలుగా వుంటుంది. (1) ఏ దేశాలతో ఈ మంతనాలు జరుపుతున్నామో అవి మన సమస్యలను అర్థం చేసుకుని తమ శక్త్యానుసారం సహాయం చేయగలమని అనడం. (2) మన అవసరాల మేరకు కావలసిన సహాయం ఇస్తున్నట్లు ప్రకటించడం. ఈ రెండింటిలోను ఇప్పుడు మొదటి పద్ధతికి మాత్రమే పరిమితమై కృష్ణమాచారి ప్రభృతులు మంతనాలు జయప్రదమైనట్లు కన్పిస్తుంది. తర్వాత రెండవ అంశం సాధించుకొనవలసి వుంటుంది.

ఇప్పుడు శ్రీ కృష్ణమాచారి పర్యటించిన దేశాలలో అమెరికా అతి ప్రధానమైనది. అట్లాగే అక్కడ జరిగిన మంతనాలు కూడా చాలా ముఖ్యమైనవి. ఈ విషయాన్ని వారే విలేఖరులు గోష్ఠిలో విశదం చేశారు. మనకు సహాయం చేస్తున్న చెయ్యగల దేశాలలో అమెరికాకు వున్న తాహతు, శక్తి ఇతర దేశాలకు లేవు. అందువల్లనే అధ్యక్షుడు కెనడీతో ఇంకా ఇతర అమెరికన్ ప్రభుత్వ నాయకులతో శ్రీ కృష్ణమాచారి జరిపిన మంతనాలు అత్యంత ప్రధానమైనవి అవి ఈ ప్రధానమైన ఫలితాలను కూడా ఇచ్చాయి. (1) పూర్వం అమెరికా, బ్రిటన్ మొదలైన కామన్ వెల్త్ దేశాలు ఎంత సహాయంచేస్తే తాను అంత సహాయం మాత్రమే చేస్తానంటూ వచ్చింది. ఇప్పుడు ఈ మంతనాలవల్ల ఈ రకమైన పరతు తొలగిపోయింది. అమెరికా తాను చేయగల సహాయాన్నంతా ఒకరితో నిమిత్తం లేకుండా చేయడానికి అంగీకరించింది (2) చైనా దురాక్రమణదండయాత్రలవల్ల భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలు ఎటువంటివో అమెరికా నాయకులకు ఇప్పుడు పూర్వం కంటే బాగా అర్థమైనట్లు స్పష్టపడుతున్నది. అమెరికా అధ్యక్షుడు అంతటివాడు ఈ చైనా ప్రమాదాన్ని భారతదేశం తట్టుకోగలిగేందుకు కాంగ్రెస్ పెట్టే హద్దులను దృష్టిలో వుంచుకొని ఎంత సహాయం చేయగలమో అంత సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. పైగా భారతదేశంపట్ల అది ఎదుర్కొంటున్న కష్టదశపట్ల అత్యంత సానుభూతి ప్రకటించారు.

ఇక్కడ ఒకవిషయం వుంది; భారతదేశం తాను చేతులు ముడుచుకుకూర్చునిఅంతా సహాయాన్ని అమెరికా మొదలైన దేశాలవద్ద కోరడంలేదు. తన ప్రయత్నం ఏమిటో తాను చేసుకుంటూ మిగతా సహాయాన్ని అర్థిస్తున్నది. ఈ సహాయం మూడు నాల్గు ఏళ్ళలోగా 15—16 వందల మిలియన్ల డాలర్ల దాకా అవసరం అవుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పుడు ఇంత సహాయాన్ని అమెరికా, బ్రిటన్ ఇతర కామన్ వెల్త్ దేశాలు చేస్తాయా చేయగలవా అన్నది ప్రశ్నకాదు. ఆ దేశాలు మనకు అవసరమైన సహాయం సమకూర్చడానికి సుముఖంగా వున్నవా లేదా అన్నదే ప్రశ్న, ఆ దేశాలు ఇందుకు అనుకూలంగా వున్నవని శ్రీ కృష్ణమాచారిగారి యాత్రవల్ల తేలింది. కాబట్టి ఇంతవరకు ఈ వ్యవహారం జయప్రదం అయిందనే భావించవచ్చు.

కృపలానీ విజయం

ఉత్తర ప్రదేశ్‌లోని అమ్రోహా స్థానానికి ఆచార్య కృపలానీ అత్యధిక సంఖ్యా బలంతో లోక్‌సభకు ఎన్నికకావడం దేశం నేడు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులదృష్ట్యా హర్షించదగిన విషయం. అధికారపక్షంగా కాంగ్రెసు పార్టీ అనుసరిస్తున్న విధానాల దృష్ట్యా ఈ విజయానికి ఎవరూ ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు. ఈనాడు రాజకీయముగా దేశానికి కమ్యూనిస్టు చైనా దురాక్రమణను మించిన ప్రమాదమొకటి ఏర్పడి ప్రజాస్వామ్యం పునాదులను బలహీనపరుస్తున్నది. దేశం మొత్తం మీద కాంగ్రెసుకు తిరుగులేని బలం వున్నందున రాష్ట్రాలలోను, కేంద్రంలోను ఆ పార్టీకి సంఖ్యాబలం లభించింది. ఆ సంఖ్యా బలాన్ని వినియోగించుకొని కొనసాగించే పరిపాలనలో అది ప్రజా జీవితాన్ని దేశ భవిష్యత్తును రకరకాలుగా కట్టడి చేస్తున్నది. దీని ఫలితాలను ప్రజలు నిత్యజీవితంలో అనేకవిధాలుగా అనుభవిస్తూ అసంతృప్తి చెందుతున్నారు. కాని ప్రజలస్థితి ఇలా వుండనీ కాని, జాతి మొత్తంగా కష్టనష్టాలకు గురి అవుతున్నదని గాని గ్రహించిన కాంగ్రెసు నాయకులు; గ్రహించినా ఎలుగెత్తి చెప్పే పార్టీ ప్రతినిధులు; చెప్పినా వాగిమాట పాటించే మంత్రులు ఒకవేళ పాటించినా పరిపాలనా విధానాలలో రాగల మార్పులు మృగ్యమని అనుభవం మీద భావన ఎదుతున్నది. దానితో ఏర్పడిన వ్యతిరేక భావాలను ప్రజలు తమ ఓట్ల బలంద్వారా నిరూపించి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరచు కొనడానికి తగినట్లుగా బలం, ప్రత్యేకలిగిన రాజకీయ ప్రతిపక్షం కొరతకూడ దేశానికి ఏర్పడింది. రాజకీయంగా ప్రజాస్వామ్యానికి ఏర్పడిన ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో బలంకలిగిన ప్రతిపక్షాల స్థానే విమర్శనాదృష్టి, వ్యక్తిత్వం, రాజకీయవిజ్ఞత, అధికార పరిలోభంలేని వారి నాయకత్వం ప్రజలకు అవసరంకాగలదు. దేశ సేవలో పెద్దలు అనుభవజ్ఞులు అయినవారు పార్లమెంటులో వుండడం, ప్రభుత్వం లోటుపాట్లనుబట్టబయలు చేయడం ప్రజాస్వామ్యం ప్రవర్ధమానం కావడానికి అవసరం. కనుకనే ఆచార్య కృపలానీవంటి ప్రముఖులు లోకసభకు ఎన్నికకావడం హర్షనీయం.

జాతీయోద్యమంలోను ప్రజాసేవలోను అపార అనుభవం గడించిన ఆచార్య కృపలానీవంటి వారిని ఓడించడానికి కాంగ్రెసుపార్టీ అనుసరించిన పద్ధతులుగర్హించదగినవి. అమ్రోహా నియోజకవర్గంలో ముస్లిం ఓటర్లు తగిన సంఖ్యాబలంలో వున్నారు కనుక వారి ఓట్లను రాబట్టి గెలవడానికని చివరి నిమిషంలో కేంద్ర మంత్రి శ్రీ మహ్మద్ ఇబ్రహీంనుఅభ్యర్థిగా నిర్ణయించడం; స్థానికంగా నిర్ణయించిన కాంగ్రెసు (హిందూ) ప్రతినిధి అభ్యర్థిత్వాన్ని మార్పు చేయడం; మహ్మద్ "సాహెబ్"కు ఓటు చేయమని చివర కు ప్రధాని కూడ ప్రకటనలుచేయడం, కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాంమహమ్మద్ పని కట్టుకొని ప్రచారానికి దిగడాన్నిబట్టి కేవలం ఓట్లకోసం కాంగ్రెసు ఈ విధమైన తత్వాన్ని ప్రజలలో రెచ్చగొట్టినట్లు అయింది. రాజకీయ జీవితంలో చెడ్డ సంప్రదాయాలను ప్రవేశపెట్టిందనే విమర్శలకు తావు ఇచ్చింది. తాను సిద్ధాంతరీత్యా ప్రబోధించే జాతీయ సమైక్యతా సిద్ధాంతాన్ని ఆచరణలో తానే కాదంటున్నట్లు అయింది. అయినా చివరకు ఆచార్య కృపలానీ విజయంపొందడాన్నిబట్టిఇలాంటి చెడ్డ సంప్రదాయాలను యుక్తులను ప్రజలు చిరకాలం సాగనివ్వరని స్పష్టపడింది. ఇకనైనా కాంగ్రెసు నాయకత్వం దీని నొక గుణపాఠంగా ఎంచి వ్యవహరించడం భవిష్యత్తుకు శ్రేయస్కరం. అమ్రోహా ఉపఎన్నిక ఫలితం ఏవిధంగా ఉంటుందోనని దేశంమొత్తం ఎంతో ఆదుర్దాగా ఎదురుచూసింది. దేశ శ్రేయస్కాము లందరి అభిమతానికి అనుగుణంగా ఆచార్య కృపలానీ విజయం సాధించారు. వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

రాష్ట్రంలో పరిణతి

హైదరాబాద్, మే 21 : రాష్ట్రంలో రక్షణనిధికిగాను మే 18వరకు 4,42,05,072 రు॥ వసూలైనట్లు నేడు వరకటి ప్రకటించడమైంది. ఇదిగాక 75599 గ్రాముల బంగారం కూడా లభించింది.

బంగారపు బాండ్లలో పెట్టుబడులు 219128 గ్రాములు దాకా వచ్చాయి.

జాతీయ రక్షణ బాండ్ల వల్ల రు. 1,07,88,900 లు రక్షణ పాలిట్ సర్టిఫికెట్ల వల్ల రు. 2569400 లు, జాతీయ రక్షణ నిధి వల్ల రు. 1,39 88,595 లు లభ్యమైనాయి.

కాంగ్రెసంటే పట్టు ప్రజల విశ్వాసం

తెలంగాణా పర్యటనపై నాయకుల ప్రకటన

హైదరాబాదు, మే 21: తెలంగాణా తమ పర్యటనవల్ల ప్రజలకు కాంగ్రెస్‌పట్ల ఆంతేలేని నమ్మకం నాయకత్వం అంటే ఎంత విశ్వాసమున్నదీ స్పష్టంగా విశదం అయిందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య, కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో అభివ్యక్తంచేశారు.

చైనా దురాక్రమణను ప్రతిఘటించడానికి ఎటువంటి త్యాగాలు చెయ్యడానికైనా ప్రజలు సిద్ధంగా వున్నట్లుగూడా వారు తెలియజెప్పారు.

తాము పాల్గొన్న ప్రతిసభకు జనం అపూర్వంగావచ్చారని, పట్టుదల, ఉత్సాహం ఆ ప్రజలలో పుష్కలంగా వున్నాయని, కొన్ని కొన్నిచోట్ల ప్రజలు తమ ఇబ్బందులను గూర్చి విన్నవించుకున్న సందర్భాలు కూడా వున్నాయని శ్రీ సంజీవయ్య చెప్పారు.

"మాకు అందిన విజ్ఞాపనలను తగిన చర్యలకోసం రాష్ట్రప్రభుత్వానికి అందజేస్తాము." అన్నారు.

రాష్ట్రప్రభుత్వం వాటిని బుట్టదాఖలు చేస్తుంది కనుకవారికి సంతోషం ఏమిటి అని ఒక విలేఖరి ప్రశ్నించగా. "మాద్దాం" వారు బుట్టదాఖలు చేస్తారో, మరేమి చేస్తారో మాద్దాం" అని సమాధానం చెప్పారు.

ఈ పర్యటన మూలంగా ప్రజలకు శ్రీ సంజీవయ్య ఆంటే ఎంతతమ్మకము, విశ్వాసమూ వున్నాయో గూడా వ్యక్తం అయిందని, సామాన్య మానవుడియొక్క ఆశలకు ఆకాంక్షలకు చిహ్నంగా శ్రీ సంజీవయ్య నిలుస్తున్నారని రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ రఘురామయ్య అన్నారు.

ప్రజలు ఈ పర్యటనలో తమయందు ప్రకటించిన అభిమానం రాగాలకు తమ ఇద్దరి తరఫున శ్రీ సంజీవయ్య తమ కృతజ్ఞతను తెలియజేశారు. "హృదయపూర్వకంగా ప్రజలకు మేము ధన్యవాదాలు తెల్పుతున్నాము" అన్నారు.

టర్కీనగరాలలో సైనికపాలన అమలు

రాకపోకలు నిషేధం: వీధుల్లో గస్తీ ఏర్పాట్లు

అంకారా, మే 21: అంకారా, ఇజ్మీర్, ఇస్తాన్‌బుల్‌లో టర్కీప్రభుత్వం ఒక నెలరోజు పాటు సైనికపాలన్ని అమలుచేస్తున్నది, సాయుధసేనలు నేటి ఉదయం తిరుగుబాటును అణచివేశారు.

ఎర్జూరూ టర్కీలో ప్రవేశించటం కాని టర్కీని విడచిపెట్టటం కాని చేయరాదని ఆంతరంగిక వ్యవహారాలమంత్రిత్వశాఖ ఆదేశించింది. ఆ కారణంచే వెళ్లిన అధ్యాపకులనికూడా వెనక్కి మరలించారు. భద్రతా చర్యగా రోడ్లు, సముద్రం, విమాన ప్రయాణాలన్నింటినీ ఆపుచేశారు.

జాతీయ రక్షణసంఘం ప్రధాని శ్రీ ఫుమ్లత్ సోయ్ అధ్యక్షతన సమావేశమయ్యింది. సెనేటు నేటిక్రాతి సమావేశం కానున్నది.

ఇదివరలో ఒకసారి తిరుగుబాటు జరపటానికి ప్రయత్నించిన శ్రీ తలత్ ఆదిమిరల్‌ను అరెస్టుచేశారు. నేడు మరో ఎనుమండుగురు మాజీ ఉన్నతోద్యోగులను నిర్బంధంలోనికి తీసుకున్నారు.

ఒక విలేఖరి

వకు మెరుగ్గక పోవచ్చునని చక్కెర పారిశ్రామికులు భావిస్తున్నారు.

అయితే చక్కెర పరిశ్రమను ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ఆహార వ్యవసాయ శాఖవారు సరిగా అర్థం చేసుకోవడం లేదని కూడా ఈ వర్గాలు అంటున్నాయి. గత కొన్ని నెలలో సంభవించిన పరిణామాలు తిరిగి సంభవించకుండా చేయాలంటే, అయిదు లక్షల టన్నుల చక్కెరను బఫర్ నిల్వగా ఉంచాలని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ సూచించినట్టు తెలుస్తున్నది. కాని సంగతి సందర్భాలను బట్టి చూస్తే, రెండేళ్లనాడు చక్కెర పారిశ్రామికులవద్ద మించిన నిల్వలు ఉండిపోయినప్పుడు, ప్రభుత్వము కనీసం అయిదు లక్షల టన్నులను బఫర్ నిల్వ చేయాలన యోచన జరిగింది. కాని స్వల్ప వ్యవధిలోనే దేశంలో చక్కెర వాడకం నూటికి 25 వంతులు పెరుగుతుందని, నాలుగు లక్షల టన్నుల వరకు ఎగుమతి చేయవలసి ఉంటుందనే అప్పుడు స్పష్టపడలేదు. అందువల్లనే 1961—62 సీజనుకు "పరిమితి ఉత్పత్తి" విధానాన్ని అనుసరించారు. ఇక 1962—63 సీజనులో చక్కెర ఫ్యాక్టరీలకు సంబంధించినంతవరకు ఇష్టం వచ్చినంత చెరుకు అడడానికి స్వేచ్ఛ ఉన్నా, చెరుకు పంట తక్కువగా వేసినందున, అందుబాటైన పంట బెల్లం, కండసారి ఉత్పత్తికి మరలించినందున, ఈ సీజనులో ఉత్పత్తి 21½ లక్షల టన్నులకు మించదని అంచనా వేస్తున్నారు. తాజా అంచనాలనుబట్టి చూస్తే, వచ్చే సీజనుకు చక్కెర నిల్వ అనేది ఉండకపోవచ్చునన్నది ఆందోళనకరంగా ఉంది.

ఈ పరిస్థితిలో కేంద్ర ఆహారమంత్రి నుంచి ప్రోత్సాహకరమైన కొన్ని సూచనలు రావచ్చునని చక్కెర పారిశ్రామికులు ఆశించారు. కాని ఆచరణలో అలాంటిదేమీ జరగలేదు. నిర్ణీతమైన ప్రాంతాలలో ముందుగాను, అవసరంగాను చెరుకు ఆడినందుకు రిబేట్లు యిస్తారని ఆశించారు. అలాగే గత రెండు సీజనుల నగటు ఉత్పత్తికి మించిన చక్కెరను ఉత్పత్తి చేసినప్పుడు, దానిమీద ఎక్సయిజు సుంకం ముందరా కూడా ఇస్తారనుకొన్నారు. కాని అలాంటిదేమీ ఇంతవరకు జరగకపోవడం చక్కెర పారిశ్రామికులకు నిరుత్సాహం కలిగించింది. ఈ సీజనులో పెద్దగా ఉప్పు చెరుకుపంటమ ఇతరులతో పోటీ పడుకొని, చక్కెర ఉత్పత్తి చేయడంలో పారిశ్రామికులకు గల ఈ చిక్కులు కూడా దేశంలో చక్కెర సప్లయిని కుంటుపరుస్తున్నాయి.

ఇప్పుడు దేశంలోని పరిస్థితిని బట్టి సాలుకు కనీసం 30 లక్షల టన్నుల చక్కెరను ఉత్పత్తిచేస్తూ, దానిని సాలీనా రెండు మూడు లక్షల టన్నుల చొప్పున పెంచుకుంటూ పోవలసిన అవసరం ఉంది. పెరుగుతున్న జనాభానుబట్టి, చక్కెర వాడకం అభివృద్ధినిబట్టి దేశంలో చక్కెర వాడకం సాలీనా నూటికి 6—8 వంతులు చొప్పున పెరుగుతుందని అంచనా వేయవచ్చు. కనుకనే దేశంలో ఇప్పు డేర్పడిన పరిస్థితి 1958—59 లో కంటె తీవ్రమైనదనే భావించవలసి ఉంది. చెరుకు సప్లయికి చక్కని ఏర్పాట్లు చేస్తే సాలుకు 35 లక్షల టన్నుల ఉత్పత్తిచేయగల యంత్రశక్తి చక్కెర ఫ్యాక్టరీలకు ఉంది. 1963—64 లో ఉత్పత్తి మామూలుకంటె నూటికి 50 వంతులు పెంచవలసిన అవసరం ఉంది. దానిని సాధించడానికి ప్రభుత్వం ఏమి చేస్తుందన్న ప్రశ్న చక్కెర పారిశ్రామికుల నుంచి వినవస్తున్నది.

విదేశ మార్కెట్ స్థితి

దేశంలో చక్కెర సప్లయికి చిక్కుల సంగతి ఎలా ఉన్నప్పటికి, విదేశాలకు చక్కెర ఎగుమతికి భంగం లేదని, ఈ ఏడాది 25 కోట్ల రూపాయల మేరకు విదేశ కరెన్సీని ఆది సంపాదిస్తుందని భారత చక్కెర మిల్లుల సంఘంవద్ద దర్యాప్తు చేయగా తెలియవచ్చింది.

చక్కెర ఎగుమతికి సంబంధించినంత వరకు మూడు ప్రధానాంశాలు గమనార్హాలు. 1961 లోను 1962 లో ప్రపంచ మార్కెట్లలో చక్కెరధర పడిపోయినప్పటికి ఎప్పుడూ లేనంతగా భారతదేశంనుంచి చక్కెర ఎగుమతి జరిగింది. మనదేశంలో ఉత్పత్తి జరిగే చక్కెరలో స్వల్ప భాగమే ఎగుమతి కావడం దానికొక కారణం. పోతే ఇందుకు సంబంధించిన ఖర్చులను ఇతర దేశాలవారి పెచ్చుగాఉండే దేశీయ వాడకంమీద సర్దుబాటు ప్రయత్నం మరొక కారణం. ఇక రెండవ అంశం చవ ప్రభుత్వంగా ఈనాడేభారతదేశంకూడాబరక చక్కెరను (రా షుగర్) ఎగుమతిచేయడం పారంభించింది. విదేశాలు అనేకం బరక చక్కెరను దిగుమతిచేసుకొని, తమకు అవసరమైనట్టుగా దానిని "రిఫైన్" చేసుకొనడానికి అలవాటు పడ్డాయి. భారతదేశంలో సన్న చక్కెర (వైట్ షుగర్) ఉత్పత్తి అయినంతవరకు విదేశాలకు దాని ఎగుమతులు పెరుగలేదు. ఇప్పుడు బరక చక్కెర ఉత్పత్తిలో కూడా అది సిద్ధం కావడంతో అమెరికా, బ్రిటన్, జపాన్, కెనడాలలో భారత చక్కెరకు కొత్త మార్కెట్లు ఖరీంచాయి. భారత ప్రభుత్వం కృషివల్లను, కామ్నాపురులోని చక్కెర పరిశోధక సంస్థ ప్రయత్నాలవల్లను దేశంలో 39 ఫ్యాక్టరీలు బరక చక్కెర ఉత్పత్తికి సంసిద్ధతను వెల్లడించారు. యు. పి. లో 99 వేల టనులు, ఆంధ్రలో 22 వేల టన్నులు, మద్రాసులో 2000 టన్నుల బరక చక్కెర ఉత్పత్తికాగా మహారాష్ట్రంలో లక్ష టన్నులు ఉత్పత్తి జరిగింది. అంటే దేశంలో మామూలు చక్కెర ఉత్పత్తిలో 223 వేల టన్నుల వరకు బరక చక్కెరకు పోయిందన్నమాట.

ఇక గమనార్హమైన మూడవ అంశం. అమ్మకాల కాంట్రాక్టులు. 1963 లో బట్వాడాకు కంట్రాక్టులు 1962 లోనే జరిగిపోయింది. విదేశ వాణిజ్యంలో ఇది ప్రోత్సాహకరమైన మార్పు. ఇలా జరిగిన కంట్రాక్టుల ప్రకారం ఈ ఏడాది 438 వేల టన్నుల చక్కెర విదేశాలకు ఎగుమతి కాగలదని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. జపాన్, బ్రిటన్, వియత్నాం, పిరియా, అమెరికాలకు బరక చక్కెర, కెనడా, లంక, మలయాలకు సన్న చక్కెర యిప్పుడు ఎగుమతి అవుతున్నది. దేశంలో చక్కెర ఉత్పత్తి తగ్గబట్టి కాని, లేకపోతే ఈ ఏడాది ఈ ఎగుమతులు ఇంకా పెరిగేవని పారిశ్రామిక వర్గాలు భావిస్తున్నాయి. దీనికి తోడు ప్రపంచ మార్కెట్లలో చక్కెర ధర అధికంగా ఉంది. 1961, 1962 నాటి కంటె 300 రెట్లు అధికంగా ఉంది. కనుక భారత చక్కెర ఎగుమతికి ఇది మంచి సమయమని వాణిజ్య వర్గాలు భావిస్తున్నాయి. ఒకవేళ 1961, 1962 లో వలె వస్టాలు వచ్చినా, విదేశ కరెన్సీలో 60 కోట్ల రూపాయలను భారత ఖజానాకు చక్కెర పరిశ్రమ చేర్చగలదని, ఈ సొమ్ములో కొంత భాగాన్ని ఎగుమతులకు పెట్టుబడిగా వినియోగించినా దేశానికి అవసరమైన విదేశీ కరెన్సీని చక్కెర పరిశ్రమ సంపాదించడం మాత్రమే కాక, దేశంలోనే కాక, విదేశ మార్కెట్లలో కూడా మంచి గిరాకీ ఉండే విధంగా భారత చక్కెర పరిశ్రమ నిల్వగలదని పారిశ్రామిక వర్గాలు భావిస్తున్నాయి.

కాని దేశంలో వాడకందారుల భావనలు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. అందుకు కారణం వారికి స్వేచ్ఛగా, సరిపడైన ధరకు చక్కెర లభించక పోవడం, ఆ ఏర్పాటు. కూడా చేపినప్పుడు మాత్రమే చక్కెర పారిశ్రామికుల భావాలను ప్రభుత్వ పద్ధతులను వాడకందార్లు అర్థంచేసుకొని హర్షించగలరు.

భారత రక్షణ పథకాలు

కెనెడీ సంతృప్తి

వాషింగ్టన్, మే 21 : విన్న భారత, ఆర్థిక, రక్షణ వ్యవహారాల వాస్తవ్యత్వాలు మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారితో జరిపిన సంభాషణలలో చైనా దురాక్రమణకు తమ్మ రక్షించుకొనడానికి భారతదేశం చేసుకుంటున్న సన్నాహాలు ప్రయత్నాలను అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ సానుభూతితో నమర్థించినట్లు తెలియవస్తున్నది.

అయితే అమెరికాచేసే సహాయం సరూపం తెలియకపోయినా, ఈ ఉభయుల మధ్యలో ఈ విషయం రాకపోయినా భారతదేశానికి అమెరికా కాంగ్రెసుయొక్క అభిప్రాయాలవల్ల ఏర్పడే పరిమితులను దృష్టిలో పెట్టుకుని ఎంత ఎక్కువసహాయం చేయటం సాధ్యమవుతుందో, అంత ఎక్కువ సహాయాన్ని సమకూర్చడానికి ప్రయత్నించగలమని శ్రీ కెన్నెడీ శ్రీ టి. టి. కృష్ణమాచారికి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

27 నుంచి కొత్త కార్డులు

న్యూఢిల్లీ, మే 21: మే 27 నుండి 6 నయాపైసల కొత్త పోస్టుకార్డులు అమ్మకానికివస్తాయి. ముందు వీటిని బొంబాయి, మద్రాసు, కలకత్తా, న్యూఢిల్లీ లో మాత్రమే అమ్ముతారు. రివ్వయి కార్డులు ఇప్పుడు రద్దు. తర్వాత వస్తాయి. ప్రస్తుతం వున్న 5 నయాపైసల పోస్టు కార్డులు స్టాక్ అయిపోయేవరకు అమ్మకంలో వుంటాయి. వీటికి 1 నయాపైసా స్టాంపును అతికించి అమ్ముతారు.

కాళహస్తి, మే 21 : కాళహస్తి జిల్లా ముస్సబు శ్రీ టి. జయశంకరంను సత్యవేడుకు స్పెషలరీ సబ్‌మేజిస్ట్రేటుగా బదిలీచేశారు. వారిస్థానే శ్రీ ఎన్. కృష్ణమూర్తి ఛార్జి పుచ్చుకొన్నారు.

చక్కెర కొరతకు మూల కారణాలు

ఈనాడు మార్కెట్‌లో స్వేచ్ఛగా చక్కెర లభించకపోవడానికి కారణమేమిటి ? ఈ ప్రశ్నకు ఎవ్వరికీ తోచిన సమాధానాలు వారు చెబుతున్నారు. అయితే ఒక మాట మాత్రం నిజం. దేశంలో చక్కెర వాడకం పెరిగింది. విదేశాలకు కూడా ఎక్కువగా ఎగుమతి జరుగుతూ ఉంది. కనక ఈ రెండు పరిస్థితులకు అనుగుణంగా చక్కెర పరిశ్రమ ఏప్రిల్ సీజనులో తన ఉత్పత్తిని 33 లక్షల టన్నులకు లేదా అంతకు మించి పెంచవలసి ఉంది. అయితే ఇందుకు తగిన శక్తి చక్కెర పరిశ్రమకు కలదని, 1963—64 లో చెరుకుపంట కూడా బాగా పండింది, కాగా బెల్లం, కండసారా ఉత్పత్తిదార్లతో పోటీగా చక్కెర ఫ్యాక్టరీలవారు చెరుకు కొనడానికి తగిన ప్రోత్సాహ మివ్వాలని భారత చక్కెర మిల్లుల సంఘం అధ్యక్షుడు భావిస్తున్నాడు. చక్కెర పంట వేసే కాలంలో అధిష్ట పశాత్తు బెల్లానికి, కండసారాకి తగిన ధర ఉండడంవల్ల దేశంలో పెక్కుచోట్ల ఈ వాణిజ్యపు పంటను వేశారు. అయితే ఈ ఏడాది బెల్లం, కండసారా నిల్వలు హెచ్చుగా ఉన్నందువ, ఈ సీజనులో వలె వచ్చే సీజనులో చెరుకు అతిగా వాని ఉత్పత్తి వైపు మొగ్గక పోవచ్చునని చక్కెర పారిశ్రామికులు భావిస్తున్నారు.

అయితే చక్కెర పరిశ్రమను ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ఆహార వ్యవసాయ శాఖవారు సరిగా అర్థం చేసుకోవడం లేదని కూడా ఈ వర్గాలు అంటున్నాయి. గత కొన్ని నెలలో సంభవించిన పరిణామాలు తిరిగి సంభవించకుండా చేయాలంటే, అయిదు లక్షల టన్నుల చక్కెరను బఫర్ నిల్వగా ఉంచాలని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ సూచించినట్టు తెలుస్తున్నది. కాని సంగతి సందర్భాలను బట్టి చూస్తే, రెండేళ్లనాడు చక్కెర పారిశ్రామికులవద్ద మించిన నిల్వలు ఉండిపోయినప్పుడు, ప్రభుత్వము కనీసం అయిదు లక్షల టన్నులను బఫర్ నిల్వ చేయాలన యోచన జరిగింది. కాని స్వల్ప వ్యవధిలోనే దేశంలో చక్కెర వాడకం నూటికి 25 వంతులు పెరుగుతుందని, నాలుగు లక్షల టన్నుల వరకు ఎగుమతి చేయవలసి ఉంటుందనే అప్పుడు స్పష్టపడలేదు. అందువల్లనే 1961—62 సీజనుకు "పరిమితి ఉత్పత్తి" విధానాన్ని అనుసరించారు. ఇక 1962—63 సీజనులో చక్కెర ఫ్యాక్టరీలకు సంబంధించినంతవరకు ఇష్టం వచ్చినంత చెరుకు అడడానికి స్వేచ్ఛ ఉన్నా, చెరుకు పంట తక్కువగా వేసినందున, అందుబాటైన పంట బెల్లం, కండసారా ఉత్పత్తికి మరలించినందున, ఈ సీజనులో ఉత్పత్తి 21½ లక్షల టన్నులకు మించదని అంచనా వేస్తున్నారు. తాజా అంచనాలనుబట్టి చూస్తే, వచ్చే సీజనుకు చక్కెర నిల్వ అనేది ఉండకపోవచ్చునన్నది ఆందోళనకరంగా ఉంది.

ఈ పరిస్థితిలో కేంద్ర ఆహారమంత్రి నుంచి ప్రోత్సాహకరమైన కొన్ని సూచనలు రావచ్చునని చక్కెర పారిశ్రామికులు ఆశించారు. కాని ఆచరణలో అలాంటిదేమీ జరగలేదు. నిర్ణీతమైన ప్రాంతాలలో ముందుగానూ, అవసరంగాను చెరుకు ఆడినందుకు రిబేట్లు యిస్తారని ఆశించారు. అలాగే గత రెండు సీజనుల నగటు ఉత్పత్తికి మించిన

వేదప్రజల అవసరాలను తీర్చేదే సామ్యవాద ప్రభుత్వం

నిడమానూరు హైస్కూలు భవనాలకు శంకుస్థాపనచేస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటన

ఒంగోలు, మే 21 : పామర్రుపురం నిడమానూరులో గతశుక్రవారం శ్రీ కూనం రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల భవనాలకు అర్థికమంత్రి శ్రీ కూనపు బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీ లోందా నారన రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ; శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గౌరవ ప్రదంగాను, సుస్థిరంగాను నడుస్తున్నదని, ప్రభుత్వం తలపెట్టిన నవ సౌజనాలను సామాన్య ప్రజానీకం పేద ప్రజలు పొందినప్పుడే ప్రభుత్వము సార్థకత ప్రభుత్వమనిపించుకుంటుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఎందరో త్యాగధనులు అత్యధిక అధ్యక్షుడు శ్రీ కె. శ్రీరాములు రెడ్డి సమర్పించిన స్వాగత వినతి పత్రానికి సమాధానమిస్తూ బడ్జెట్‌లో విద్యుచ్ఛక్తికి గాను కేటాయించిన మొత్తాలు చాలవని రాష్ట్రములో విద్యుచ్ఛక్తి అవసరాలను తీర్చేందుకు 2.40 కోట్ల అవసరమని ఆర్థిక మంత్రి అన్నారు.

పద్మిపాడు సంయుక్త సమితి అధ్యక్షుడు శ్రీ మోపర్తి పున్నయ్య చౌదరి జాతీయరక్షణ నిధికిగాను వసూలుచేసిన రు 86 వేలు మంత్రిగార్కి సమర్పించారు. హైస్కూలు భవనం నిర్మాణానికిగాను రు 30 వేలు విరాళంగా ఇచ్చిన కూనం రామిరెడ్డిని శ్రీ బ్రహ్మానందరెడ్డి అభినందించారు.

లోపగుంట పౌరజననాడలో ప్రాథమిక పాఠశాల భవనానికి మంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. సంఘయతి అధ్యక్షుడు శ్రీ పాతూరి అంజయ్య మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు.

రాష్ట్రపతి పర్యటన

నిడదవోలు, పెరవలి, తణుకు, ఆకివీడు, పెనుగొండ, పాలకొల్లు, నరసాపురం, భీమవరం, ఆచంట, పోడూరు, పెనుగొండ, పాలకొల్లు, నరసాపురం, భీమవరం, ఆచంట, పోడూరు

ఆరా, ఈనెల 16 విజయవాడ గాంధీజీ మున్సిపల్ హైస్కూలు ఆవరణలో జరిగిన పిలిఁతారల ఉత్సవమునక

కమ్యూనిస్టుల రౌడీ తనాన్ని తుడిచిపెడతాను

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

(స్వకీయ విలేఖరి) నెల్లూరు, మే 21 :

"కమ్యూనిస్టుసిద్ధాంతాన్ని శాంతియుతంగా ప్రచారం చేసుకోవడానికి నా ఆక్షేపణేమీ లేదు. కాని రౌడీతనమంతటినీ తుడిచిపెడ్తాను. కమ్యూనిస్టులను అదుపులో వుంచేందుకు భారత రక్షణ నిసంధనలు నాకుచాలు, అని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కమ్యూనిస్టులను హెచ్చరించారు.

స్థానిక సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకు ఆవరణలో, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతన నిన్నజరిగిన నెల్లూరుజిల్లా యువజన కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇంకా ఇలా అన్నారు: "30 ఏండ్లక్రితం మాజిల్లా యువజన కాంగ్రెసుకు అధ్యక్షుడుగా వుంటిని. నేటి యువకులు భవిష్యత్ నాయకులు. ఈనాటి యువకులు స్వాతంత్ర్య పోరాటం సమయానికి పుట్టివుండలేదు గనుక వారు విప్లవాత్మక భావాన్ని పరిగ్రహించి వుంటారు. స్వాతంత్ర్యమువచ్చిన తరువాత కాంగ్రెసు సభ్యత్వము పెరిగిన అందుకు తగినట్లుగా కాంగ్రెసుసంస్థబలం పెరగనందుకు వాకు చాలా విచారంగా వుంది. గాంధీజీ రోజులలో పిపల్ డైరెక్షనుగా వుండేది. కాని నేటి కాంగ్రెసువాదులు ప్రాథమిక సూత్రాలనేమరచిపోతున్నారు. ఆనాటి నిజమైన కాంగ్రెసువాదు లెవరైనదీ ప్రజలకు తెలుసు.

చైనాతో ప్రచ్ఛన్నంగా లేదా మరి ఖుల్లంఖుల్లా యుద్ధము కొనసాగవచ్చు. ఈ యుద్ధము జరిగినా మన శ్రీశైలం, పోచంపాడు వగైరా ప్రాజెక్టులు తప్పకుండా అమలు జరుగుతాయి. జాతీయ రక్షణనిధికి ఆంధ్రప్రదేశ్ రు 4½ కోట్లు విరాళ మిచ్చిందని తెల్పుటకు నాకు చాలా సంతోషంగా వుంది.

నెల్లూరుజిల్లా వెనుకబడిన జిల్లాయేకదా! లోని ధనికులు లిమిటెడ్ కంపెనీలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా పరిశ్రమలను అభివృద్ధిపరచుకొనకపోవడం శోచనీయము.

కర్నూలుజిల్లా చాలావరకు అభివృద్ధి చెందినది. కర్నూలు జిల్లాలో కడప-కర్నూలు కాల్వ తుంబ్రపక్కల ప్రాంతములో కొత్తగ్రామాలు వెలాయి."

అంతకుముందు జిల్లా యువజనకాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి ముఖ్యమంత్రి ప్రభృతులకు స్వాగతం చెబుతూ, భారతీయులనీమ ఆల్లాలవలె నెల్లూరుజిలా వెనుకబడిన జిల్లాయని, గనుక ఈ జిల్లా సాధ్యమైనంతవరకు అన్నివిధాలా అభివృద్ధిపరచేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేకశ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో చాలామంది యువనాయకులకు శిక్షణ నిచ్చినందుకు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిని అభినందించారు. ఆయన యిలా అన్నారు:

"నువకు సంపద, ఆయుధాలు కొరతగా వున్నప్పటికి విదేశాలలో భారత్‌కు గౌవరగౌరవాలు తెచ్చినవాయి. 'మంచి' ప్రక్కనే ఎప్పుడూ 'చెడు' వుంటుంది. ఈ 'చెడు' ప్రక్కన లేకపోతే "మంచి"ని మెచ్చుకునేవారుండరు. ఇందుకు ఉదాహరణగా రాజా యణంరాజు 'పుండర', కైశోయిను తీసుకోవచ్చు. ఇతర రష్యాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నాయి. మన ఆంధ్రప్రదేశ్ ఒక్కన్న సాయంలోనే అభివృద్ధి చెందినది. పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి అవసరము. మనకు అవసరమైన విద్యుచ్ఛక్తిని సమకూర్చుకునేందుకు మన ముఖ్యమంత్రి శక్తిసంచవలేకుండా కృషి చేస్తున్నారు. కాంగ్రెసు పథకాలు సమాజవాదము దిగజారిపోవడం నాకు చాలా విచారకరంగావుంది. కాంగ్రెసువన్న మహా సముద్రమువంటిది. అందులోకి మంచీ, చెడూ రెండూ వచ్చి పడుతున్నవి. నెల్లూరు జిల్లా యువకులు తమవ్యక్తిత్వాన్ని మెరుగుపరుచుకొని, రాష్ట్రభవిష్యత్ బాధ్యతాభారాన్ని వహించాలని కోరుతున్నాను."

ఆంధ్రప్రదేశ్ యువజనకాంగ్రెసు కార్యదర్శి శ్రీ కాథాకృష్ణారెడ్డి మాట్లాడుతూ, అనంతపురి పరులైనకొందరు శ్రీ సంజీవరెడ్డి వాయకత్వమునుండి తొలగిపోవుటకు ప్రయత్నాలుచేస్తున్నారని, అయినప్పటికి శ్రీ సంజీవరెడ్డి హోదాభద్రంగానే వుంటుందని గట్టిగ చెప్పారు.

ప్రణాళికలమంత్రి శ్రీ మద్రి చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతయువకులు, భవిష్యత్‌లో నాయకత్వము వహించేందుకు యువకులకు శిక్షణ నివ్వాలని. యువకులు ముమ్మంగా దేశానికి సేవచేయాలని అన్నారు. ప్రస్తుతము కాంగ్రెసులో పభృతులసంఖ్య హెచ్చుగా వున్నప్పటికి, వాస్తవానికి కాంగ్రెసుసంస్థ బలంగా లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు. నేటి దేవరాజీకూటాలలో యువకులు నిరుత్సాహంచవలసిన పాత్ర చాలా కొప్పుదని, పేదలు నిరక్షరాస్యులయిన గ్రామీణ ప్రజల అభివృద్ధికై కృషి చేసేందుకు యువకులు గ్రామాలకు పోవాలని, వారి తరువాతే గ్రామీణ వ్యక్తుల సేవా దళాలను ఏర్పాటు చేసుకొని, అన్నివిషయాలలో గ్రామాలు స్వయం సమృద్ధి సంతరించుకుంటేనే వుండేట్లు చూడాలని మంత్రి డా. చెన్నారెడ్డి యువకులకు సలహాయిచ్చారు. శ్రమదానం చేయాలని, గ్రామాలలో ఆ గ్రామ కాలంలో ఏర్పడే నిరుద్యోగాన్ని తగ్గించుకోవాలని వుద్బోధించారు. ఆంధ్రుల సంక్షేమానికై చాల ప్రాజెక్టులను నిర్మించేందుకు గట్టిగ కృషిచేస్తున్న డా. నీలం సంజీవరెడ్డి నాయకత్వాన పురోగమించ వలసిందని సమావేశానికి హాజరయిన యువకులను డా. చెన్నారెడ్డి ఉద్బోధించారు.

తిరుగేసన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ వి. పి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, యిటీవలికాలములో దేశవ్యాప్తమేగాక, ప్రజలు తమ నాయకులలోని 'మంచిని గ్రహించి 'చెడు'ను వదలివేయాలన్నారు.

నెల్లూరుజిల్లాకు కనుపూరు కాల్వ, సోమశిల ప్రాజెక్టు వచ్చితీరుతవని హామీయిచ్చారు. కాని అవి ఎప్పటికి పూర్తిఅయ్యేది తాము చెప్పజాలమని, ఒక్కపణాళికలోని పథకాలన్నీ ప్రణాళికాకాలం ముగిసేలోపలే పూర్తిగా అమలు జరుపబడావని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అన్నారు. దేశరక్షణనిధి వసూళ్ల విషయంలోను, అమ్మకంపన్ను మోపాల విషయంలోను యువకులైన కాంగ్రెసువాదులు పి. ఐ. డి. ఉగా పనిచేయాలన్నారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి (ఎం. ఎల్. ఎ.) వందన సమర్పణ చేస్తూ, తమను ఎన్నడు కదపకూడనంతటి బలమైనస్థితిలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వున్నారన్నారు. తమ ముఖ్యమంత్రి పదవీకాలంలోనే సోమశిల ప్రాజెక్టును, కనుపూరు కాల్వను మంజూరు చేయవలసిందిగా సంజీవరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

ఫిల్ము సెన్సార్‌షిప్ సూత్రాలు సవరణ

మండలి అధ్యక్షునికి ఎక్కువ అధికారాలు

న్యూఢిల్లీ, మే 19 : భారతప్రభుత్వం సినిమాటోగ్రఫీ (సెన్సార్‌షిప్), 1858, సూత్రాలకు ఒక ముఖ్యమైన సవరణ చేసింది.

దీనిప్రకారం కేంద్ర ఫిల్ముసెన్సారు మండలి అధ్యక్షుడు సవరణ సంఘం ప్రత్యేక సవరణ సంఘం రెండింటిని ఏర్పాటు చేయటానికి బదులు ఒక్క సవరణ సంఘాన్ని మాత్రమే ఏర్పాటు చేయగలడు. ఈ సంఘంలో అధ్యక్షుడు కాక 9 మందికి మించని సభ్యులు ఉంటారు.

సందర్భాన్నిబట్టి ఎంతమంది సభ్యులను నియమించుకోవాలో నిర్ణయించుకోవలసినది అధ్యక్షుడు వివాదగ్రస్తమైన చలనచిత్రాలను రూపొందించుటకు మండలి సవరణ సంఘంగా పరిశీలించవచ్చును.

ఈవిధంగా అధ్యక్షునికి ఎక్కువ స్వేచ్ఛ నివ్వబడింది. గృహస్థాలకోసం పోటీ చేసే చలనచిత్రాల పరిశీలనకు మండలి సభ్యులను నియమించే అధికారం కూడా వారికున్నది.

రాష్ట్రపతి పర్యటన జ్ఞాపకార్థం

బెహరాన్, మే 21 రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్ అధికారపూర్వకంగా జరిపిన పర్యటనకు జ్ఞాపకార్థం ఇరాన్ ప్రభుత్వం రెండురకాల తపాలాబిళ్లలు జారీచేసింది.

ఈ బిళ్లమీద భారత, ఇరాన్‌దేశాల జాతీయ పతాకాలను, వాటి అడుగున టాజ్ మహల్ బొమ్మను, బెహరాన్‌లోని పెహెలవీ మసీదు బొమ్మను ముద్రించారు.

రామగుండం థర్మల్ కేంద్రం: ఎ. 4 కోట్ల అమెరికా ఋణం

—ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, మే 21 : ఆంధ్రప్రదేశ్‌లోని రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని పెద్దపెట్టున విస్తరించటానికి కమ్యూనిస్టేతర విదేశీ ద్రవ్యం నిమిత్తం అమెరికా భారత్‌కు 84 లక్షల డాలర్ల (రు 4 కోట్లు) ఋణాన్ని ఇస్తున్నది. ఈ ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి, భారత ప్రభుత్వంతరపున ఆర్థికమంత్రిత్వశాఖ సంయుక్తకార్యదర్శి శ్రీ కె. ఎస్. సుందరరాజన్, అమెరికా ప్రభుత్వంతరపున రాయబారి, మిస్టర్ జాన్ కెన్నెత్ గాల్‌బెయిత్ ఒప్పందంపై సంతకాలు చేశారు. పి. ఎల్. 480 ఒప్పందంనిధుల నుండి మరో రు 37 కోట్లను (78 లక్షల డాలర్లు) కూడా సహాయం చేయనున్నట్లు రాయబారి తెల్పారు.

భారతప్రభుత్వ విదేశ వ్యవహారాలు తీర్చటానికి అమెరికా ప్రభుత్వం మరో రెండు ఋణాలను యివ్వటానికి సమ్మతించినదని రాయబారి తెల్పారు. మొదటిది 77 లక్షల డాలర్ల (రు. 3.7 కోట్లు) ఋణం ఆదిమూరియా బొగ్గు భూములలో గ్రాఫైట్ నూర్పాన్ని నిర్మించే ప్రాజెక్టుకార్యే విదేశీ ద్రవ్యానికి పెట్టుబడిగా యిస్తున్నారు. రెండవది 51 లక్షలడాలర్లు (రు 2.4 కోట్లు) ఋణం దీనిని దుర్గాపూర్ బొగ్గు ప్రాజెక్టు ఉత్పత్తిశక్తిని రెట్టింపుచేయటానికి వినియోగిస్తారు. ఈ రెండు ప్రాజెక్టులు బీహారు రాష్ట్రంలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టుల పని బలంగా ఉక్కు మిల్లులకు బొగ్గు సరఫరా గాక పెరుగుతుంది.

శ్రీ హామర్షెల్డు స్మారక గ్రంథాలయం

కిట్వే (ఉత్తర రొడేషియా), మే 19 1961 లో ఇక్కడికి సమీపంలో విమానం కూలిన ఫలితంగా చనిపోయిన ఐక్యరాజ్యసమితి పదవి కార్యదర్శి శ్రీ డాగ్‌హామర్షెల్డ్ స్మారకము నిన్న అక్కడ "స్మారక గ్రంథాలయం" ప్రారంభించబడినది. 25 మే పిల్లల విలువచేసే ఈ గ్రంథాలయాన్ని ప్రిన్స్ తర్బీలవారు ఉచితంగా ఏర్పాటు చేశారు.

దామోదర లోయ చట్టం

సవరించాలని పరిష్కర్త సలహా

మద్రాసు, మే 21 : దామోదర్ లోయసంస్థకు, బీహార్ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలకు వచ్చిన వివాదంలో పరిష్కర్తగా వ్యవహరించిన డా. పి. వి. రాజమన్నారు దామోదర్ లోయసంస్థ చట్టాన్ని ప్రవేశపెట్టి 15 ఏళ్లు దాటినందున దానిని సవరించాలని సూచించారు. ఆ చరణలో ఎదురయ్యే పెక్కు సమస్యలను ఈ చట్టం ఆలోచించియుండదని వారన్నారు.

ఉమ్మడిఖర్చులో నౌకాయాన ఖర్చుకు డామోదర్ వ్యయపడుతుందని వారు తెల్పారు. పరిశ్రమల నుంచి వ్యవసాయేతర కార్యకలాపాలకు, స్వరాష్ట్రంలోని పనులకు నీటినరఫరా చేయటానికయ్యే వ్యయాన్ని ఉమ్మడిఖర్చుగా భావించరాదని వారు తీర్పునిచ్చారు.

ఉమ్మడిఖర్చులో కొన్నిభాగాన్ని కూడా ప్రభుత్వాలు పెట్టుకోకుండరలేదని దామోదర్ లోయ సంస్థమాత్రమే ఆ ఖర్చును భరించాల్సి ఉంటుందని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం చేసిన వాదాన్ని డా. రాజమన్నార్ త్రోసివుచ్చారు. మూడు ప్రభుత్వాలు సమానవాటాలుగా ఉమ్మడి ఖర్చును భరించాలనేసంస్థ వాదాన్నికూడా వారు అంగీకరించలేదు ఇటువంటి ఉమ్మడిఖర్చును నీటివ్యయం, వరదనివారణ, విద్యుచ్ఛక్తివంటి ప్రధానాంశాల ఖర్చును కేటాయించే మొత్తంలో చేర్చాలని చట్టంలో 34, 35, 36 సెక్షన్లప్రకారం ప్రభుత్వాలు ఈ ఖర్చులో వాటాలను భరించాలని వారు తెల్పారు.

పరిష్కారానికైన ఖర్చులను దామోదర్ లోయ సంస్థ, పశ్చిమబెంగాల్, బీహార్ ప్రభుత్వాలు సరిసమానంగా పంచుకోవాలని వారు తీర్మానించారు.

విద్యుత్సంకటాలపథకం: పశ్చిమబెంగాల్ వ్యతిరేకత

రాష్ట్రపారిశ్రామికాభివృద్ధికి, రాబడికి తీవ్రనష్టాన్ని కలిగిస్తుందని వాదన

కలకత్తా, మే 20 : మండలాల ప్రాతిపదికపై విద్యుత్ ప్రాజెక్టులను రూపొందించటానికి కేంద్రం ఇటీవల చేసిన ప్రతిపాదన కనీసం పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి సంబంధించినంతవరకు మంచిది కాదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం భావిస్తున్నది. ఈ ప్రతిపాదనను ఆచరణలో పెడితే అది రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధినికుంటువడజేస్తుందని అది ఆదాయానికి తీవ్రనష్టాన్ని కల్గిస్తుందని అధికారిత్యా వెల్లడయింది.

భారతప్రభుత్వం ఇటీవల ప్రాంతీయ విద్యుత్ మండలాలను ఏర్పాటుచేసి చిరకిక అఖిలభారత మండలాన్ని ఏర్పాటు చేయటానికి ప్రతిపాదనచేసింది. ఈ పథకంక్రింద పశ్చిమ బెంగాల్, బీహార్, దామోదర్ లోయసంస్థ, ఎగువ ఖరిస్సాలతో తూర్పు హిమాలయ మండలాన్ని ఏర్పాటు చేయాలన్నది.

పశ్చిమ బెంగాల్, బీహార్ పారిశ్రామికంగా ఎంతో పురోగమించాయని ఒరిస్సాలోగూడా పారిశ్రామికాభివృద్ధి అనకాశాలు పెరుగుతున్నాయని అయితే ఎంత అభివృద్ధివి సాధించినప్పటికి విద్యుదుత్పత్తి పథకాలు ప్రస్తుత అవసరాలను తీర్చలేకపోతున్నాయని రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులు వెల్లడిచేశారు. బీహార్, పశ్చిమబెంగాల్ విద్యుత్ సరఫరా అవసరాలను తీర్చటానికి దామోదర్‌లోయ సంస్థకు కొత్త విద్యుదుత్పాదక యంత్రాలను యిచ్చినప్పటికి ఈ విధంగా ఉత్పత్తియయిన విద్యుచ్ఛక్తిని సరిసమానంగా పంచుకోవట కాని అనుకున్నదనుయానికి కొత్తవాటిని పనిచేయించటం కాని జరుగలేదని రాష్ట్రప్రభుత్వం వాదిస్తున్నది.

విద్యుచ్ఛక్తి విషయంలో పశ్చిమబెంగాల్ స్వాతంత్ర్యగాక బీహార్, ఒరిస్సాలు స్వతంత్రంగా సమృద్ధిని సాధించలేదని ఎవరిస్థాయి అవసరాలు వారికి తీరక పైవారికి పనికలం చేయటానికి ఒక్కక్షణంలోనాటు విద్యుచ్ఛక్తి కూడా మిగలదని రాష్ట్రప్రభుత్వం తెల్పుతున్నది.

ఈ పరిస్థితులలో కేంద్రప్రభుత్వ ప్రతిపాదన సమంజసంగాలేదని ఆ విధంగా ప్రాంతీయమండలాలను ఏర్పాటుచేయటం ఆచరణసాధ్యంకాని, ఆర్థికంగా లాభదాయకంకాని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నది.

160 ప్రభుత్వోద్యోగులపైబహిరంగదర్యాప్తులు

న్యూఢిల్లీ, మే 19 : 160 మంది ప్రభుత్వోద్యోగులపై బహిరంగ దర్యాప్తులు ప్రారంభమైనట్టు దేశీయాంగ శాఖ ప్రత్యేక పోలీసు స్థాపనా విభాగం నివేదిక విడుదల చేసింది. వారిలో 24 మంది ఉన్నతోద్యోగులుకూడా ఉన్నారు. వారిలో యిద్దరు కమిషనర్ అసిస్టెంట్లు ముగ్గురు రక్షణశాఖకు సలహాదారు ఆర్థికశాఖకు, ముగ్గురు డైరెక్టర్లు శాఖకు, ఇద్దరేసి తలాకాం, కేంద్ర పాలిత ప్రాంతాలు, ఆహార, వ్యవసాయ శాఖ, ఒక్కరేసి చొప్పున పి. డబ్ల్యు. డి, ఉక్కు భారీ పరిశ్రమలశాఖ, గనుల, ఇంధన శాఖ, రేడియో సమాచార శాఖ, దేశీయ వ్యవహారాల, న్యాయ శాఖలకు సంబంధించినవారు.

మార్చినెలలో 12 మంది ప్రభుత్వోద్యోగులకు 13 మంది ప్రయివేటు వ్యక్తులకు శిక్షలుపడ్డారు 93,950 మొత్తంలో జరిమానాలు విధింపబడ్డాయి.

మార్చిలో 15 మంది ప్రభుత్వోద్యోగులపై దర్యాప్తులు ముగిసి కేసులు నడుస్తున్నాయి. 39 మంది ప్రభుత్వోద్యోగులు 8 మంది ఉన్నతోద్యోగులకు డిసార్డుమెంటు ద్వారా శిక్ష లభించింది. 78 మంది ప్రభుత్వోద్యోగుల విషయంలో తగుచర్యలను తీసుకోవలసిందిగా ఆ డిపార్టుమెంటులకు ఉదహరించారు.

ఢిల్లీలోని స్వర్ణకారులు 72 గంటల నిరాహారదీక్షను విరమించిన పిమ్మట వేదోక్తంగా క్రతువు జరిపారు.

స్వర్ణకారుల నిరాహార దీక్ష

వేలాదిగా పాల్గొంటున్నట్లు

అఖిలభారతసంఘం వెల్లడి

కలకత్తా, మే 19 : స్వర్ణకారులకు ప్రభుత్వం తగు సదుపాయాలను చూపించాలని కోరుతూ దేశమంతటా వేలాది స్వర్ణకారులు 72 గంటల నిరాహారదీక్షకు పూనుకొన్నారని నేడిచట అఖిలభారతీయ స్వర్ణకారసంఘం వెల్లడిచేసింది.

మువర్ణ నియంత్రణ ఉత్తర్వును సవరించాలని, నిరుద్యోగులైన స్వర్ణకారులకు వేరే ఉద్యోగాలను చూపించటానికి తక్షణం చర్యలను తీసుకోవాలని ప్రభుత్వంపై వత్తిడి తేవటానికి మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, జమ్ము-కాశ్మీరు, రాజస్థాన్, ఢిల్లీ, పంజాబ్, ఉత్తరప్రదేశ్ తదితరరాష్ట్రాలలో స్వర్ణకారులు నిరాహారదీక్షను గైకొన్నారని సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ అనిల్‌వాసు ప్రకటించారు.

మే 21 న జరిగిన ప్రధాని నివాసగృహం ఎదురుగా దేశ స్వర్ణకారుల ప్రతినిధులు నిరసన ప్రదర్శనలను జరుపుతారనికూడా వారు ప్రకటించారు.

ఇనుమడుకాణాలలో నిరాహారదీక్ష

తమకు కేటాయించిన కోటారాలేదని వర్తకులు నిరసనలు చెబుతున్నారు. అదీకాక, ఈవారంలో పట్టణంలో పెళ్లుగా వివాహాలు జరిగినందున కూడా చక్కెరకొరత ఏర్పడిందంటున్నారు.

ఇద్దరు వర్తకుల అరెస్టు

తమదుకాణాలముందు ధరలపట్టీలుపెట్టి కిరసనాయిలు అమ్మలేదన్న కారణాన లక్ష్మయ్య, ఇబ్రహీం అనే దుకాణదారులను సయ్యదాబాదు పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ కీతల్ సింగ్ తివారి దేశరక్షణ నిబంధనలకింద అరెస్టు చేశారు. వీరిని వెంటనే 7వ సిటీ మేజిస్ట్రేటు వద్ద హాజరుపెట్టగా బెయిల్‌మీద వారిని ఆయన విడుదల చేశారు.

కాంగ్రెసు అధ్యక్షునికి సన్మాన విందు

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య రక్షణ మంత్రి శ్రీ రఘురామయ్య గౌర, వార్థం దళితజాతులసంఘం తెలంగాణా శాఖ ఆధ్యక్షులు శ్రీ జె. హెచ్. కృష్ణమూర్తి, మాజీ - శాసనసభ్యురాలు శ్రీమతి జె. ఎం. రాజమణిదేవి విందునిచ్చారు. పురప్రముఖులు, శాసనసభ్యులు పెక్కుమంది ఈ విందులో పాల్గొన్నారు.

* * *

ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుసేన్ శ్రీ దాశరథి అనువాదంచేసిన "తెలుగు అప్పావా" అనే భజనాన్ని రాజభవన్‌లో విన్నవిస్కరించారు. శ్రీ హబీబుర్ రహమాన్, శ్రీ డి. రామానుజరావు ప్రభృతులు ఈ సందర్భంలో అక్కడ వున్నారు.

దొంగసారా వ్యాపారులపై పోలీసుల దాడి

దిగువ ధూల్‌పేటలో మారుమూలలవున్న దొంగసారా కేంద్రాలపై షి ఇన్‌యత్‌గుండ్ పోలీసులు ఇన్‌స్పెక్టరు శ్రీ పద్మారావు నాయకత్వాన దాడిచేసిన సారా కాయడానికి సంబంధించిన పరికరాలను ధ్వంసంచేశారు. రవాణాకు సిద్ధంగావున్న 600 లీటర్ల సారాను పట్టుకున్నారు. ఒకరిని అరెస్టుచేశారు. ఈ నేరము ఎక్సయిజు శాఖవారికి తగిన చర్యలు తీసుకొనవలసిగాను అప్పగింతపెట్టారు.

విద్యామంత్రి

ప్రస్తుతం ఉదకమండలంలోవున్న విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు విమానంమీద బెంగుళూరునుంచి ఈ నెల 23 వ తేదీ సాయంకాలం ఇక్కడికి వస్తారు.

బేసిక్ ట్రెయినింగ్ కేంద్రం

కస్తూరిబా జాతీయస్మారకమన్న హైదరాబాదువారిని మరాట్వాడా ప్రాంతంలో ఉపాధ్యాయులకోసం బేసిక్ ట్రెయినింగ్ కేంద్రాన్ని ఆరంభించమని భారతప్రభుత్వం కోరింది. ఈ సంఘంవారు తమ కార్యకలాపాలకు సంబంధించి సంతవరకు పూర్వరంగంలోనే హైదరాబాదు సంస్థానం అంతటికీ ఒక్కటిగా వ్యవహరిస్తున్నారు.

మద్రాసు - బొంబాయిల మధ్య ఫోర్‌లింకు

సరాసరి డయల్ సదుపాయం

మదరాసు, మే 20 : మద్రాసు, బొంబాయిలమధ్య కో-ఆక్సియల్ కేబుల్‌ను వ్యవస్థీకరించే నిర్మాణపుని వచ్చే సంవత్సరంలో ప్రారంభం అవుతుందని 1965 నాటికి యీ పని పూర్తికాగలదని కేంద్ర కమ్యూనికేషన్లు ఉపమంత్రి శ్రీ బి. సి. భగవతి నేడిక్కడ వెల్లడించారు.

భూమిమీద స్తంభాలు పాతివేసి టెలిఫోన్ కేబుల్స్‌నే భూగర్భంలోగుండా కోఆక్సియల్ కేబుల్స్‌ను వేస్తారు.

టెలిఫోన్‌కు టిటా సరాసరి డబ్బు కాట్టే వారునుసరి తమటెలిఫోన్లనుంచి డయల్‌చేసి ట్రంక్ టెలిఫోన్ కనెక్షన్లను పొందవచ్చు.

రాజధాని వార్తలు

రాజధానిలో చక్కెర కొరత

ప్రజల ఆవస్థ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 21 : గత రెండు రోజులుగా హైదరాబాదు పట్టణంలో చక్కెర లభించక ప్రజలు నానా అవస్థ పడుతున్నారు. తమకు కేటాయించిన కోటారాలేదని వర్తకులు సంజాయిషీ చెబుతున్నారు. అదీకాక, ఈవారంలో పట్టణంలో పెళ్లుగా వివాహాలు జరిగినందున కూడా చక్కెరకొరత ఏర్పడిందంటున్నారు.

ఇద్దరు వర్తకుల అరెస్టు

తమదుకాణాలముందు ధరలపట్టీలుపెట్టి కిరసనాయిలు అమ్మలేదన్న కారణాన లక్ష్మయ్య, ఇబ్రహీం అనే దుకాణదారులను సయ్యదాబాదు పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ కీతల్ సింగ్ తివారి దేశరక్షణ నిబంధనలకింద అరెస్టు చేశారు. వీరిని వెంటనే 7వ సిటీ మేజిస్ట్రేటు వద్ద హాజరుపెట్టగా బెయిల్‌మీద వారిని ఆయన విడుదల చేశారు.

కాంగ్రెసు అధ్యక్షునికి సన్మాన విందు

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య రక్షణ మంత్రి శ్రీ రఘురామయ్య గౌర, వార్థం దళితజాతులసంఘం తెలంగాణా శాఖ ఆధ్యక్షులు శ్రీ జె. హెచ్. కృష్ణమూర్తి, మాజీ - శాసనసభ్యురాలు శ్రీమతి జె. ఎం. రాజమణిదేవి విందునిచ్చారు. పురప్రముఖులు, శాసనసభ్యులు పెక్కుమంది ఈ విందులో పాల్గొన్నారు.

* * *

ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుసేన్ శ్రీ దాశరథి అనువాదంచేసిన "తెలుగు అప్పావా" అనే భజనాన్ని రాజభవన్‌లో విన్నవిస్కరించారు. శ్రీ హబీబుర్ రహమాన్, శ్రీ డి. రామానుజరావు ప్రభృతులు ఈ సందర్భంలో అక్కడ వున్నారు.

దొంగసారా వ్యాపారులపై పోలీసుల దాడి

దిగువ ధూల్‌పేటలో మారుమూలలవున్న దొంగసారా కేంద్రాలపై షి ఇన్‌యత్‌గుండ్ పోలీసులు ఇన్‌స్పెక్టరు శ్రీ పద్మారావు నాయకత్వాన దాడిచేసిన సారా కాయడానికి సంబంధించిన పరికరాలను ధ్వంసంచేశారు. రవాణాకు సిద్ధంగావున్న 600 లీటర్ల సారాను పట్టుకున్నారు. ఒకరిని అరెస్టుచేశారు. ఈ నేరము ఎక్సయిజు శాఖవారికి తగిన చర్యలు తీసుకొనవలసిగాను అప్పగింతపెట్టారు.

విద్యామంత్రి

ప్రస్తుతం ఉదకమండలంలోవున్న విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు విమానంమీద బెంగుళూరునుంచి ఈ నెల 23 వ తేదీ సాయంకాలం ఇక్కడికి వస్తారు.

బేసిక్ ట్రెయినింగ్ కేంద్రం

కస్తూరిబా జాతీయస్మారకమన్న హైదరాబాదువారిని మరాట్వాడా ప్రాంతంలో ఉపాధ్యాయులకోసం బేసిక్ ట్రెయినింగ్ కేంద్రాన్ని ఆరంభించమని భారతప్రభుత్వం కోరింది. ఈ సంఘంవారు తమ కార్యకలాపాలకు సంబంధించి సంతవరకు పూర్వరంగంలోనే హైదరాబాదు సంస్థానం అంతటికీ ఒక్కటిగా వ్యవహరిస్తున్నారు.

పంచాయతీలపై జిల్లా కలెక్టర్లకు అధికారాలు

హైదరాబాదు, మే 20: ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రభాగం) పంచాయతీచట్టం (1950) లోని 127 సెక్షన్ 2వ సబ్-సెక్షన్ ప్రకారం, ఇందుకు సంబంధించిన పూర్వపు ఉత్తర్వులన్నింటినీ రద్దుచేస్తూ ఇన్-స్పెక్టర్లు తమకు 132 (2) బి కింద గల అధికారాలన్నింటిని జిల్లాకలక్టర్లు వారిజిల్లాలలోని పంచాయతీలన్నింటిమీద చెలాయించడానికి అధికారమిచ్చారు.

కృష్ణా జిల్లా ప్రధానాధికారులు

పెక్కుమంది బదిలీ

బందరు, మే 18: కృష్ణాజిల్లాలో ప్రధాన శాఖలలోని ప్రధాన అధికారులను బదిలీచేస్తూ ప్రభుత్వం ఆదేశాలు పంపింది.

జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎ. కరీం హైదరాబాదులోని సెక్రటేరియటుకు బదిలీకాబడి ఆ స్థానానికి శ్రీ కె. సుబ్రమణ్యం; జిల్లా పోలీసు అధికారి శ్రీ కె. రామకృష్ణచెట్టి స్థానంలో శ్రీ సర్దార్ హుస్సేను; జిల్లాజడ్జి శ్రీ ఎం. ఏ. జబారు స్థానంలోకి శ్రీ బి. ఆర్. చలపతిరావు; జిల్లా అదనపు జడ్జి స్థానంలోకి శ్రీ వి. కామేశ్వరరావు, రోడ్ రవాణాసంస్థ డివిజనల్ కంట్రోలరు శ్రీ కె. అప్పారావు స్థానంలో శ్రీ ఎస్. సుబ్బారాయుడును నియమిస్తూ ఉత్తర్వులు వచ్చాయి.

కలెక్టరు శ్రీ కరీంవారి బదిలీతో ఈ జిల్లాలో సాంఘిక సంక్షేమ కార్యకలాపాల్లో ఇతోధిక శ్రద్ధతో ఎంతో కృషి చేసినందుకు నిన్న సాయంత్రం జిల్లా సంక్షేమ భవనములో సాంఘిక సేవాసంస్థల నిర్వాహకులు అభివందనసభ జరిపారు. శ్రీయుతులు శ్రీ శ్రీలంశెట్టి శ్రీధరం కె. వి. శ్రీనివాస్ యం. బాలచంద్రరావు, నాయుడు వాగీశ్వరరావు, యం. శేషాచలం (అర్బన్ట్రస్టుల సంఘాధ్యక్షులు) కలెక్టర్ దంపతులను ప్రశంసిస్తూ ప్రసంగించారు. కలెక్టరు సముచితరీతిని సమాధాన మిచ్చారు. శ్రీ కృష్ణ పర్తి వరసింహారావు వందన సమర్పణచేశారు.

ప్రభుత్వ స్థీడరు శ్రీ తురగా వెంకట్రావు దంపతులు కలెక్టరు దంపతులకు పిడ్రోటు తేనీటివిందు చేశారు. శ్రీ వెంకట్రావు ప్రసంగిస్తూ "కృష్ణాజిల్లా ముఖ్యపట్టణమైన బందరు గతంలో ఎంతో మందువున్నా నేడు ఎంతో వెనుకబడిపోయిందని, ఈ జిల్లాలో క్రీడాకారుల అభివృద్ధికి స్టేడియం అవసరమని, ఇది విజయవాడలో ఏర్పాటు చేస్తారని త

నెహ్రూ నివాసగృహం ఎదురుగ 4 వేలమంది స్వర్ణకారులప్రదర్శన

ప్రధానికి విజ్ఞప్తి సమర్పణ: త్వరలో పరిస్థితి చక్కబడుతుందని హామీ

న్యూఢిల్లీ, మే 21: ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఇంటి ముందు నేడు 4 వేల మంది స్వర్ణకారులు శాంతియుతంగా ప్రదర్శనలు చేశారు. శ్రీ నెహ్రూకు ఒక మెమొరాండంనుగూడా సమర్పించారు. వీరుగాక మరో రెండు వందల మంది ప్రధాని ఇంటి ముందు బైఠాయింపు సత్యాగ్రహం చేస్తున్నారు. స్వర్ణకారుల కోర్కెలు తీర్చేదాకా ఈ ఉద్యమం ఇట్లానే సాగగలదని తెలుస్తున్నది.

ప్రారంభంలో యావత్తు దేశానికి చెందిన 4000 మంది స్వర్ణకారులు ప్రధాని నివాస భవనం వెలుపల శాంతియుతంగా ప్రదర్శన జరిపారు.

అంతకు ముందు వారు 'మమ్మల్ని నియంత్రణా ఉత్తర్వును తొలగించాలి లేదా మాకు మరణమను చూపించాలి' అని వ్రాసివున్న అట్టలను చేతబట్టుకుని పాతఢిల్లీ, న్యూఢిల్లీ వీధులగుండా ఊరేగారు. అఖిలభారత స్వర్ణకారులసంఘం ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసింది.

శ్రీ నెహ్రూ ఇవతలకొచ్చి ప్రదర్శనకారులను కలుసుకున్నారు. స్వర్ణకారుల ప్రతినిధి వర్గమొకటి వారిని కలుసుకుని విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

ఈ కొత్త నిబంధనవల్ల ప్రజలు బాధపడుతున్నమాట వాస్తవమేనని కాని మారుతూ ఉన్న సమాజంలో ఇది సహజమేనని శ్రీ నెహ్రూ ప్రదర్శకుల సమస్యలను గురించి మాట్లాడుతూ తెల్పారు. ఈ ఇబ్బంది స్వల్పకాలం మాత్రమే ఉంటుందని కొంతకాలానికి అంతా చక్కబడుతుందని వారు తెల్పారు. సువర్ణనియంత్రణ ఉత్తర్వును దేశశ్రేయస్సునుకోరి ఏర్పాటుచేశారని స్వర్ణకారులకు సైతం ముందుగా దానివల్ల ప్రయోజనంఉంటుందని వారు తెల్పారు. స్వర్ణకారుల ప్రతినిధులు సమర్పించిన విజ్ఞప్తిపత్రాన్ని తాను చదివానని దానిగురించి ప్రస్తుతం ఏమీ తెల్పలేనని దానిని ఆర్థికశాఖ మంత్రిత్వశాఖకు పంపిస్తానన్నామని వారు దానిని పరిశీలిస్తారని ప్రధాని తెల్పారు.

ప్రభుత్వపథకాలద్వారా స్వర్ణకారులకు ప్రభుత్వమోదంకల శుద్ధపారిశ్రామిక బంగారాన్ని సరఫరాచేయాలని సువర్ణముండలిలో స్వర్ణకారులకు ప్రతినిధ్యం ఇవ్వాలని స్వర్ణకారులకు తక్షణం వేరే ఉద్యోగాలను చూపించే విషయానికి అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని విజ్ఞప్తిపత్రం కోరుతున్నది.

రాజధానిలో ఎథ్లెటిక్ కేంద్రం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 21:

భారత ఎమెచూర్ ఎథ్లెటిక్ సమాఖ్య వార్షిక ఎథ్లెటిక్ కోచింగ్‌క్యాంపుకు, ఇక్కడి గోషామహల్ పోలీస్ స్టేడియమ్‌లో మే 25వ తేదీ సాయంకాలం ప్రారంభోత్సవం జరుగుతుంది.

శిక్షణలను జూన్ 16వ తేదీన అధికారపూర్వకమైన పరీక్ష జరుపగలవని రాష్ట్రీయ సంఘ గౌరవకార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణ తెల్పుతున్నారు.

శ్రీ జోసెఫ్ సి. కోవాకస్ నిర్వహించిన కేంద్రంలో శిక్షణపొందిన 60మంది ఎథ్లెట్‌లకు మంత్రి శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు. 13వ తేదీన యోగ్యతాపత్రాలు అందజేశారు.

"ఆర్జునఅవార్డు" గ్రహీత శ్రీ తర్లోక్‌సింగ్‌ను సభలో సత్కరించారు.

కిలోరు 2¼ లకు అమ్ముతున్న వ్యాపారి పట్టివేత

కాకినాడ, మే 21: కోటంరాజు అన్యాయపు చక్కెర కిలోగ్రాము 1 కి రు 2 ల 15 నయాపైసలకు అమ్ముతుండగా పట్టుకొని 5 కిలోగ్రాముల పంచదారను స్వాధీనము చేసుకున్నట్లు పోలీసులు తెలియజేశారు. తహసిల్దారు శ్రీ అబ్బాయిరెడ్డి ఆదేశాలపై ఈ వ్యాపారిని పట్టుకోవడమైనది.

అమెరికా సుప్రీం కోర్టుకు అలబామాగవర్నర్ ఫిర్యాదు

వాషింగ్టన్, మే 19: అధ్యక్షుడు కెనెడీ యీ వారారంభంలో దక్షిణాది రాష్ట్రమైన అలబామాకు సైన్యాలను పంపి రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లు తీర్పు చెప్పనలసినదిగా అలబామా గవర్నర్ జార్జి వాలెస్, అమెరికా సుప్రీంకోర్టును నిన్న అభ్యర్థించారు.

వర్ణనిరసనతో బర్మింగ్‌హామ్‌లో యిటీవల అల్లర్లు చెలరేగినప్పుడు ఫెడరల్ సైన్యాలు పంపబడ్డాయి.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras-1. Editor S. Sambhu Prasad. Phone Madras 22244 & 21747 Hyderabad: 42703

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, మే 22.

కొత్తూరు కీతయగూడ, ఉస్మాన్ గంజ్ హైదరాబాదు.

వరంగల్ సూపర్ ఫైన్	75/80
1. నవ్వబియ్యం	63/75
2. దొడ్డుబియ్యం	3 25/46.50
3. అక్కుబ్బియ్యం	52 54
4. నంబరు 19 బియ్యం	50/54
5. గొట్టబియ్యం	43/44
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. కె. కే.బియ్యం	
8. కుసుమ బియ్యం	
9. కె. 12 బియ్యం	
10. ఢిల్లీ బోగాల బియ్యం	
11. తెల్ల జొన్నలు	40/46
12. దాష్టి జొన్నలు	30/36
13. పచ్చ జొన్నల	32/33
14. పసుపు	140/146
15. కందులు	57.25/65.55
16. ఎర్ర కందులు	52/58.55
17. పెసలు	46/50
18. మినుములు	63 72.00
19. లంకలు	
20. శనగలు	44.55/46
21. ఉలవలు	32 00/33
22. బెల్లము	85/93
23. మిర్చి	200/250
24. చింతపండు	55/75
25. ఉల్లిగడ్డ	13/18 00
26. గోధుమలు	52/65
27. ఎర్ర గోధుమలు	44/45
28. బక్క గోధుమలు	54/55
29. కుసుమలు	42/46 25
30. నువ్వులు	85/105
31. ఇలాతి పలుకు చిన్నవి	70/82
32. ఇలాతి పప్పు పెద్దది	96/99
33. ఆముదాలు	57.00/55.00
34. పత్తి గింజలు	35.00/38.50
35. నూనె	18.00
36. పెద్ద కందిపప్పు	81/83
37. చిన్న కందిపప్పు	70/74
38. పెసరపప్పు	95/100
39. శనగ పప్పు	65/68
40. వేర శనగ పప్పు	54/55
41. మినపప్పు	67/70
42. లంక పప్పు	47/49
43. ధనియాలు	70/75
44. ఇలాతికాయలు	

వెండి మార్కెట్

హైదరాబాదు, మే 22 సముద్రాల రామయ్యగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధిఅంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము	రు. 237.00
2. „ 10 గ్రాములు	రు. 2.44

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, మే 22

వెండి 1 కిలోగ్రా	రు. 238.00
వెండి (చిల్లరధర) 10 గ్రా.	రు. 2.40

వేగుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా

(100 కిలోగ్రాములు) రెడి	రు. 174.00

ఆముదం

(100 కిలోగ్రాం)

తిరువణ్ణామలై	రు. 147.00

వేగుశనగ కాయలు

(మేలురకం వంట 80 కిలోగ్రాం)

బోల్డు	72—00
సుపీరియర్	74—00
ఎండుకాలపు వంట	68—00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

క్విలన్ యం. యస్.	రు. 49—00
ఆరోప్	రు. 47—50
రా	రు. 47—50

న్యూయార్క్ పత్తిమార్కెట్

న్యూయార్కు, మే 21 అక్టోబరు వాయిదాధరలు నేడు ఇలా వున్నవి

ప్రారంభం ధర	32 23
ముగింపు ధర	32.45

మైసూరు అసెంబ్లీకి మాండ్య నియోజకవర్గంనుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికైన కాంగ్రెసు తిరుగుబాటుదారు శ్రీ బి. దేవయ్య ఎన్నికను ఎన్నికల ట్రిబ్యునల్ రద్దు చేసింది.

ప్రస్తుతం ఇథియోపియాలో పర్యటిస్తున్న లైబీరియా అధ్యక్షుడు శ్రీ విలియం వి. టబ్‌మాన్‌కు ఆదిస్ అబాబా విశ్వవిద్యాలయం ఈ 16 వ తేదీన గౌరవ డాక్టరేట్ బిరుదం ఇచ్చి సత్కరించింది. చిత్రంలో ఇథియోపియా చక్రవర్తి శ్రీ హెయిలీ సెలాసీని (కుడివైపు). ఆయన పెంపుడు కుక్కను (శ్రీ టబ్‌మన్ కుర్చీక్రింద) కూడా చూడవచ్చు.

క్రీడారంగం

ఫరూక్ ఆలీకి జాతీయ చతురంగ ఛాంపియన్ షిప్

సఖల్కర్, హుస్సేన్ ఆలీలకు తర్వాతిస్థానాలు

బంబాయి, మే 21:

నేడిక్కడ సమాప్తమైన ఐదవ జాతీయ చతురంగ ఛాంపియన్ షిప్ పోటీలలో మహారాష్ట్రి ఆటగాడు ఫరూక్ ఆలీ మొత్తం 11 పాయింట్లు సంపాదించి ఛాంపియన్ షిప్ చేబట్టారు.

(క్రితం సంవత్సరం వలె ఈ యేడాది కూడా మహారాష్ట్రి ఆటగాడు సఖల్కర్ ద్వితీయ స్థానం వహించారు.

హైదరాబాద్ ఆటగాడు హుస్సేన్ ఆలీ తృతీయస్థానం వహించారు.

మొత్తం 14 రౌండ్లుసాగిన ఈ టోర్నమెంటులో వేర్వేరు ఆటగాళ్ళు సంపాదించిన పాయింట్లు నివరమిది:

(1) ఫరూక్ ఆలీ – 11 పాయింట్లు.
(2) ఎస్. డి. సఖల్కర్ 10½.
(3) హుస్సేన్ ఆలీ–9½.
(4) నస్సార్ ఆలీ–9½.
(5) ఆర్. ఎఫ్ మదన్–9½.
(6) జి. శేఖర్ 9½.
(7) పి. తిలక్, మహమ్మద్ హుస్సేన్, కె. కె. శుక్లా – తలా తొమ్మిది పాయింట్లు.

పూర్వపు విజేతలు

1955–ఆర్. బి. వి. పి, డి. వెంకయ్య
1957 – రాప్‌దాస్ గుప్త.
1959 ; 1961–సామ్యుయల్ ఆరన్.

యుగోస్లావియాపై బ్రాజిల్ గెలుపు

ప్రపంచం బాస్కెట్ బాల్ పోటీలలో

రియోడిజనీరో, మే 21 నేడిక్కడ ప్రపంచం బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో ప్రస్తుతపు ఛాంపియనులు బ్రాజిల్ యుగోస్లావియాను 90–71 పాయింట్లతో ఓడించి వేశారు.

ఆరు ఆడుగుల నాలుగు అంగుళాల ఎత్తుకల బ్రాజిల్ సెంటర్ ఆమోరీ ఆంటూనియో పాస్సోస్ తన జట్టు పురోగతికి కీలకంగా నిలవారు. ఒకానొక సందర్భంలో బ్రాజిల్ 32 పాయింట్ల ఆధిక్యత వహించి వున్నది.

నేడే జరిగిన మరొక మ్యాచీలో ఫ్రాన్సు ఇటలీపై 67-63 పాయింట్లతో విజయమొందింది.

ఇంగ్లండు-వెస్ట్ ఇండీస్ టెస్ట్ మ్యాచి

లండన్, మే 21: జూన్ ఆరవ తేదీనుంచి ఓల్డ్ ట్రాఫర్డ్‌లో (మాంచెస్టర్) ఇంగ్లండు, వెస్ట్‌ఇండీస్‌లకు మొదటి టెస్ట్ క్రికెట్ పోటీ ప్రారంభమౌతుంది

1962–63 సీజన్‌లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో పర్యటించిన ఇంగ్లండు జట్టు వాయకుడు ఇ. ఆర్. డెక్స్‌టర్ ఈ మొదటి టెస్ట్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తారు.

వస్త్రాల సీలింగ్ దరలు పెరిగే సూచనలు

జులైలోగా ప్రభుత్వ నిర్ణయం

కోయంబత్తూరు, మే 21: వస్త్రాలకు ప్రభుత్వం నిర్ణయించే ధరలు త్వరలోనే కొంతవరకు పెరగవచ్చునని ఇక్కడ అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి

వస్త్రాల ధరలు పెంపుదల సమస్యను గురించి చర్చించడానికిగాను భారత వత్తిమిల్లుల ఫెడరేషన్ కార్యవర్గం మే 24 వ తేదీన బొంబాయిలో సమావేశమౌతున్నది. పత్తి, రంగులు ధరలు పెరగడం, కార్మికుల వేతనాల బోర్డు పెంచిన జీతాలు వగైరాలవల్ల వస్త్రాల తయారీ ఖర్చులు పెరిగినందున వస్త్రాలధరలు పెంచాలని జవుళి మిల్లులవారు కొంతకాలంగా ఆందోళన చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు స్థానికసంస్థలుసహా ముడిపదార్థాలమీద, రవాణాలమీద రకరకాలుగా విధించే పన్నులవల్ల కూడ తమ ఖర్చులు పెరిగినవని, కొంతకాలం కిందట వస్త్రాలకు గజాలకు బదులుగా కిలోలకు ఇచ్చికంగా నిర్ణయించిన ధరలు ఇప్పుడు లాభదాయకం కాదు అనికూడా వీరు వివరిస్తున్నారు.

1960 లో జవుళి పరిశ్రమికులు ఇచ్చికంగానే వస్త్రాల ధరలు తగ్గించే ఒప్పందానికి వచ్చిన వెంటనే అప్పటి వాణిజ్య మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి వస్త్రాలకు నలనష్టిన ధరల నిర్ణయ సమస్యను టారిఫ్ కమీషన్ పరిశీలనకు పెట్టారు: ఇచ్చికంగా నిర్ణయించుకున్న సీలింగ్ ధరలను చిరకాలం కొనసాగించడం కంటె, శాస్త్రీయ పద్ధతులలో ధరల నిర్ణయం మంచిదికాగలదన్న భావంతో ఈ ఏర్పాటు జరిగింది. ఆ కమీషన్ నివేదిక ప్రభుత్వానికి చేరినతర్వాత అన్నిరకాల వస్త్రాల ధరలు పైముఖం చూశాయి. ఈ కమీషన్ నివేదికమీద భారత ప్రభుత్వం జులై నెలలోగానే తగిన నిర్ణయానికి రాగలదని తెలుస్తున్నది. అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మహాభాయ్‌షా ఈ మధ్యనే మాట్లాడుతూ జవుళిపరిశ్రమకు ప్రమాదం సంభవించేదేమీ జరగదన్న హామీ ఇచ్చారు.

వస్త్రాల ధరలు పెరగగలవనే వార్తలు మద్రాసులోని వస్త్ర వ్యాపారులలో అంతగా చలనాన్ని కలిగించలేదు. టారిఫ్ కమీషన్ నివేదిక నిర్ణీతమైన ప్రతిపాదనలతో ప్రభుత్వానికి చేరింది. గనుక జవుళిమిల్లులవారు మాత్రమే వస్త్రాల ధరలను పెంచలేనని వీరు అభిప్రాయపడుతున్నారు. 1962 చివరలో ఈ నివేదిక ప్రభుత్వానికి చేరింది. మార్చి ఏప్రిల్‌నాటికి దీనిపై నిర్ణయం చేయగలమని ప్రభుత్వం వాగ్దానంచేసినా ఇంతవరకు అలాంటిది జరగలేదు. వస్త్రాలకు ఇప్పుడున్నధరలను ప్రభుత్వం మార్చకపోవచ్చునని అభిప్రాయంతోవున్నందున టారిఫ్ కమీషన్ కరి లన కోరిన వస్త్ర వ్యాపారులుకాని, తటపటాయిస్తూనే ఆ సూచనకు అంగీకరించిన పారిశ్రామికులుకాని ఈ నాడు ప్రభుత్వం చేస్తున్న ఆలస్యానికి అంతగా ఆందోళన చెందడంలేదు.

నిర్ణీతమైన రకాలవస్త్రాల తయారీకి ఒకేరకం, ఒకేమోస్తరు నూలును వాడుకచేస్తారు కనుక సమస్య తలెత్తిందని "మిల్లులు–తదితర మిల్లులు ఉత్పత్తిచేసే వస్త్రాలధరల మధ్య విపరీతమైన వ్యత్యాసం వుండరాదని వస్త్రవ్యాపారులు టారిఫ్‌కమీషన్ ముందు వాదించారు. దక్షిణాదిమిల్లులవారుకూడా తమ వస్త్రాలకు హెచ్చుధర కావాలి అనారు. దానికి కారణం, దక్షిణాదిమిల్లులు చిరకాలంగా ప్రజామోదం పొందిన కొన్నిరకాలవస్త్రాలను ఉత్పత్తిచేస్తూ, కొత్త డిజైనులు, రకాలు ఉత్పత్తికి విముఖంగా వున్నందున వానిధరలు ఇంతకాలంగా తక్కువగావున్నవి. కాని ఉత్తరాది మిల్లులనంగతి ఇందుకు భిన్నంగావుంది. ఉత్తరాదిమిల్లులు ఉత్పత్తిచేసేరకాలు త్వరగా మార్చుచేయడి, ధరల పథకం లోపున్న అవకాశాలవల్ల వెంటనే హెచ్చుధరలు పలుకుతున్నాయి. ఒక సమయంలో ఒకరకానికిగల ధరనుబట్టి అప్పటి స్థిరమైనధరల నిర్ణయం జరిగింది. కాని కొత్తరకాల ఉత్పత్తిజరగినప్పుడు కాని ధరలు ఈ పథకానికి చేరువు కనక,అప్పుడప్పుడు ధరలు మార్చవలసికాలమన్నట్టు సాగుతున్నది. ఈ విధంగా ఉత్తరాదిమిలులవల్ల పెరిగిన ధరలు లేకపోతే, అసలు ఇప్పుడు వస్త్రాలధరలు పెరగవలసిన అవసరంలేదని మద్రాసు వస్త్ర వ్యాపారులలో కొందరి అభిప్రాయంగావుంది.

కర్నూలులో ఫిలిం తారల ఉత్సవం

రు 1½ లక్ష వసూలు

కర్నూలు, మే 21: శనివారం రోజున యిక్కడ నిర్వహించిన ఫిలిమ్‌తారల ఉత్సవ ప్రదర్శనల ద్వారా జాతీయరక్షణనిధికి దాదాపు 1½ లక్ష వసూలైంది. దాదాపు 30 నేల మంది ఫిలింతారల ఉత్సవ ప్రదర్శనలను తిలకించారు.

హైదరాబాద్‌నుంచి రాగానే రైల్వే స్టేషనులో వేలాది ప్రజలు ఫిలింతారలకు పూలదండలువేసి ఘనస్వాగత మిచ్చారు.

తారల ఉత్సవాన్ని ప్రారంభిస్తూ, జాతీయ రక్షణనిధికి ఫిలిమ్‌తారలు ఆంధ్ర ప్రదేశ్‌లో తిరుగుతున్నందుకు వారికి మంత్రి దా. చెన్నారెడ్డి అభినందించారు. ప్రారంభంలో ఆంధ్ర ఫిలింతారల జాతీయ రక్షణనిధి సంఘం కన్వీనరు శ్రీ పి. పుల్లయ్య మాట్లాడిన తరువాత శ్రీ ఎన్. టి. రామారావు స్వాగతం చెప్పారు. శ్రీమతి రాజసులోచన రావందుకు ప్రేక్షకులు నిరాశ చెందారు.

విద్యుత్ సూత్రాల సవరణ ప్రతిపాదనలు

మండలి పరిశీలన

సిమ్లా, మే 20: భారత విద్యుత్‌సూత్రాలను సవరించే ప్రతిపాదనలను కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తిమంత్రిత్వశాఖ తాలూకు కేంద్ర విద్యుత్ మండలి పరిశీలిస్తుంది. శ్రీ ఎం. కె. కిద్వాయ్ అధ్యక్షతన మండలి రేపటి సమావేశం కామన్నది. సమావేశం రెండురోజులు జరుగుతుంది. సుమారు 40 మంది ప్రతినిధులు హాజరుకాగలరని అనుకుంటున్నారు.

స్టీమ్–హైడ్రో, డీసెల్ విద్యుదుత్పాదక కేంద్రాలను సురక్షితంగా నిర్వహించే నియమావళినికూడా మండలి ఖరారుచేస్తుంది.

కలకత్తాలో ఏప్రిల్ 13 నుంచి కలరా ఉధృతంగా వ్యాపించింది. మే 11 నాటికి సంవత్సరాన్ని. అఖరైన వారంలో ఈ వ్యాధివల్ల 200 మంది మరణించారు. 620 మంది ఈ వ్యాధి సోకింది.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1.50; సా: 7;
ఆంగ్లంలో వార్తలు: ఉ: 8; మ: 1.30; సా: 6; రా: 9.

శుక్రవారం మే 24

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-15 సమతాంశం 7-20 గాంధీ మార్గము 7-30 ఎ. బి. కనకదుర్గ 7-45 మానిక్‌నర్మ: తుమ్రీ, ఖైరవి 8-15 దేశభక్తి పాటలు 8-30 బుద్ధి లక్ష్మీనాయుడు 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయ డమండిరిలే) 1-00 వి. బి. కనకదుర్గ: స్వాతిరత్నాల్ కృతులు 1-30 క్లారినెట్ విలియమ్ దాంబుడు 1-40 హిం. వా. 2-00 బి వరె 2-10 ఉ. వా. 2-20 బి వరె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు కార్యక్రమ వివరణ 6-05 ప్రాం. వా. 6-20 మరాఠీ శ్రోతలకు 7-15 గాంధీ పథ్ 7-30 బి వరె 7-45 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసునుండి రిలే) 8-55 నేటి విశేషం 9-15 ఉ. వా. 9-30 నాటిక (విజయవాడనుండి రిలే) 10-15 రైన్‌బాన్: సారంగి 10-35 వాతావరణ సూచన, జనగణమన ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.4 మీటర్లు.)

ఉ॥ 6-30 ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు.)

8-00 ఎ వరె 9 00 ప్రసారసమాప్తి.

(42. 02 మీటర్లు)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వరె 2-00 వాతావరణ సూచన 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 జయభేరి: రూపకం (విజయవాడనుండి రిలే) 7-45 ఎ వరె 9-15 భారతదేశం చైనాభూతం 9-30 ఎ వరె 9-45 బుద్ధి లక్ష్మీనాయుడు 10-30 ఎ వరె 10-35 వాతావరణ సూచన జనగణ మన ప్రసార, సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని: (హైదరాబాదు నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-15 నేటివిశేషం 7-20 గాంధీమార్గము 7-30 పి. వి. మాలతి 8-15 దేశభక్తి గీతాలు (హైదరాబాదునుండి రిలే) 8-30 హైదరాబాదు వరె 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 లాల్‌గుడి జి. జయరామన్, లాల్‌గుడి శ్రీమతి వయొలిన్ యుగళం 1-30 భారతదేశము: చైనాభూతం గానకము 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమం ప్రసంగము జి. మైత్రి 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 జయభేరి రూపకం 7-45 సంగీతకచేరి (మద్రాసునుండి రిలే) 8-55 నేటి ముఖ్యాంశములు 9-15 భారతదేశం–చైనా భూతము 9-30 అంతర్యయంత్రం నాటిక బందా కనకలింగేశ్వరరావు 9-45 మర్లమూర్యనారాయణ హాస్య 10-35 వాతావరణ సూచన జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్రాడల్‌గిల్ 7-00 ఆరుళ్ వాక్కు: మత గంధపరిమళం 7-05 నాట్యసంగీతము 7-10 నేటికార్యక్రమవివరణ 7-15 త.వా. 7-30 శెయిది కురిప్పుగల్ 7-35 తిరుచ్చిసరి 8-00 మధురగీతం 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 1-00 హిందూస్థానీ సంగీతము 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన 2-00 త. వా. 2-10 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 వయులిన్ విలయ విద్వాంసుడు 5-45 గాంధీ అంజలి 6-00 భజన్ 6-05 ప్రాంతీయ శెయిదిగల్ 6-20 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-15 త. వా. 7-30 పొంగియెళుం భారతం (తమిళము) రూపకము 7-45 టి కే రంగాచారి 9-00 వాద్యగోష్ఠి 9-15 కదంబం కార్యక్రమం 9-30 మెల్లిశై 9-45 సంగీతామృతం మన్నార్‌గుడిసిద్ధి ఆమ్మాళ్: గోటువాద్యం 10-30 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 ఎ వరె 7-15 సంగీత మంజరి 7-30 ఎ వరె 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ప్రసారసమాప్తి 1-00 బాదర్ నిమ్మి 1-40 గీతమంజరి 2-00 మధుర గీతం 2—10 ప్రసారసమాప్తి.

(211.3, 60.98 మీ)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమవివరణ 6-35 ఆరోగ్య వేదవల్లి 7-15 సంగీతమాల 7-30 జయభేరి – తెలుగు రూపకం (విజయవాడనుండి రిలే) 7-45 ఎ వరె 8-55 నేటి అవసర పరిస్థితి 9-15 భారతదేశం – చైనాభూతం 9-30 ఆంగ్ల కార్యక్రమం 9-45 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసార సమాప్తి.

అనంతపురంజిల్లా సహకార మార్కెటింగ్ సంఘము

అనంతపురం, మే 21: అనంతపురంజిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీకి ఎక్కికి సత్యులనుండి శ్రీ కె. వి. మోరెడ్డి. శ్రీ చిట్టా వేంకటస్వామి సహకార సంఘముల ప్రతినిధులనుండి శ్రీ పప్పూరి రామాచార్యులు, శ్రీ ఎస్. రామిరెడ్డిగారు డైరెక్టర్లుగా ఎన్నుకోబడినారు. మార్కెటింగ్ సొసైటీలనుండి 5 మంది, జిల్లాబ్యాంకు ప్రతినిధి ఒకరు, ప్రభుత్వంవారి నామినీ ఒకరు యిది వరకే ఎన్నికైనారు. ఇంకా అధ్యక్ష, ఉపాధ్యక్షులఎన్నిక జరుగవలసి వున్నది. (న. వి.)

హైదరాబాదు లేబరేటరీలలో రెండు కాలరాకెట్లు నిర్మాణం

హైదరాబాదు, మే 21: హైదరాబాదులోని రక్షణపరిశోధన, అభివృద్ధి లేబొరేటరీ రెండు కాలరాకెట్లను నిర్మించింది. ఒకటి ఇంకుంబుధ్వంసం చేయుగుణాన్నది. రెండవది పైకి ఎగిరేది. ఇది రెండుదశలకు పైకిపోయే విధంగా తయారు చేయబడింది.

రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ రఘురామయ్య, రక్షణ శాఖశాస్త్రి విషయక సలహాదారుడు డా. భగవంతం నేడు ఈ రాకెట్ల ప్రయోగపరీక్షను తిలకించారు. వీటిని రక్షణ పరిశోధక లేబరేటరీ, రక్షణ మెటాలర్జికల్ పరిశోధన లేబొరేటరీలు కలసి నిర్మించాయి. ఈ రాకెట్లను సృష్టించినందుకు ఈ లేబరేటరీలవారిని రక్షణ ఉత్పత్తి మంత్రి అభినందించారు.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras-1. Editor S. Sambhu Prasad. Phone Madras 22244 & 21747 Hyderabad: 42703